కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 15 విశాఖపట్నం, 18 అక్టోబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఇండియన్ స్పేస్ స్టేషన్ కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయండి



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చారిత్రాత్మక ప్రాజెక్ట్ గగన్‌యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష నౌక మిషన్ కోసం మానవరహిత అంతరిక్ష ప్రయోగ పరీక్ష నౌకను (టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్) అక్టోబర్ 21వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య కాలంలో శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సోమవారం ప్రకటించింది. టెస్ట్ మాడ్యూల్‌కు సంబంధించిన ఫొటోలను కూడా ఇస్రో పంచుకుంది. గగన్‌యాన్ మిషన్ సన్నాహాలను ఇప్పటికే విజయవంతంగా పూర్తిచేసిన ఇస్రో కీలక మిషన్‌కు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో గగన్‌యాన్ మిషన్ సంసిద్ధతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమీక్షించి పలు సూచనలు చేశారు.

భారతదేశ గగన్‌యాన్ మిషన్ పురోగతిని అంచనా వేయడానికి భారతదేశ అంతరిక్ష పరిశోధన ప్రయత్నాల భవిష్యత్తును నిర్ధారించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. అంతరిక్ష శాఖ గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన అన్ని వివరాలను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ఆరా తీశారు. ఇందులో మానవ-రేటెడ్ ప్రయోగ వాహనాలు, సిస్టమ్ అర్హత వంటి వివిధ సాంకేతికతలు ఉన్నాయి. హ్యూమన్ రేటెడ్ లాంచ్ వెహికల్ 3 అన్‌క్రూడ్ మిషన్‌లతో సహా దాదాపు 20 ప్రధాన పరీక్షలను ప్రణాళికలతో నిర్వహించనున్నారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్ టెస్ట్ వెహికల్ మొదటి ప్రయోగం అక్టోబర్ 21న నిర్వహించనున్నారు. ఈ సమావేశం మిషన్ సంసిద్ధతను అంచనా వేయనుంది. 2025లో దాని ప్రయోగాన్ని ధృవీకరించనుంది.

(మిగతా 2లో)

## విశాఖ జిల్లా అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభి వృద్ధి శాఖా మంత్రి అదిమూలపు సురేష్ అధికారులకు సూచించారు. మంగళ వారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయంలో వీఎంఆర్డీఏ ద్వారా విశాఖలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డా॥ ఏ. మల్లికార్జునతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ ద్వారా విశాఖలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో గుంతలు లేని రోడ్లు, పరిశుభ్రత, సుందరీకరణ పనులు వంటివి చేపట్టాలని అన్నారు.

(మిగతా 2లో)

## ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ వెంటనే నిర్వహించాలి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహణపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని ఎంపీ కింజరాపు రామ్మోహన్ తప్పుబట్టారు. వేలాది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశంపై మీనమేషాలు లెక్కించడం సరికాదని హితవు పలి కారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇందులో ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఏడాది అర్థాంతరంగా రెండు కౌన్సెలింగ్‌లకే పరిమితం చేయడం బాధాకర మన్నారు. తమకు నచ్చిన కళాశాలలో సీటు, ఎంచుకున్న కోర్సు రాలేదని చాలా మంది 2, 3 కౌన్సెలింగ్‌లకు వరకు వెళ్తుంటారని తెలిపారు. కానీ విద్యార్థుల

(మిగతా 2లో)



## మరో 2 నెలల్లో ఇంటింటికి తాగునీరు



### మారుమూల గ్రామాలకూ కొత్త రోడ్లు

డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం కొత్త రోడ్లు నిర్మించినట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. మరో రెండు నెలల్లో ప్యాపిలి మండలంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ప్యాపిలిలోని రూ.5.5 కోట్లతో నిర్మించిన సరికొత్త రహదారులను ఆయన మంగళవారం ప్రారంభించారు. గార్లదిన్నె నుంచి అలేబాదు

(మిగతా 2లో)

## ఐక్యూఏసి సమావేశ మందిరం 'శ్రేష్ట' ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ ఎష్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసి)లో నూతన సమావేశ మందిరం(బోర్డ్ రూమ్)-శ్రేష్ట ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఆధునిక వసతులతో సమావేశాల నిర్వహణకు ఉపయుక్తంగా దీనిని ఏర్పాటు చేసారు. వివిధ సంస్థలు, ప్రతినిధులు తరచూ ఏయూ ఐక్యూఏసి కార్యాలయాన్ని సందర్శిస్తుంటారు. వీరితో చర్చించడానికి ఉపయు క్తంగా ఆధునిక వసతులతో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసారు. ప్రత్యేకంగా ప్రజెంటే షన్ ఇవ్వడానికి, వర్సిటీ వనరులు, వసతులు, సామర్థ్యాలు, ప్రగతి వంటి విభిన్న అంశాలను నిపుణులకు, కమిటీల ప్రతినిధులకు వివరించడానికి ఎంతో ఉపయుక్తంగా ఈ సమావేశ మందిరం నిలచే విధంగా ఆధునికత ఉట్టిపడే విధంగా దీనిని సుందరంగా తీర్చిదిద్దారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, వై.రాజేంద్ర ప్రసాద్, టి.శోభశ్రీ, ఎస్.కె భట్టి, వి.విజయలక్ష్మి, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత, ఐక్యూఏసి కోఆర్డి నేటర్ ఆచార్య డి.లలిత భాస్కరి, ఆచార్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపైనే గిరిజన మహిళ ప్రసవం



అల్లూరి జిల్లా: ఎంతటి వారికైనా కీలక సమయాల్లో ఆపన్నహస్తం అవసరం అవుతుంది. ఆ క్షణంలో సహకారం అందితే అనుకున్న కార్యం కార్యరూపం దాలుస్తుంది. అదే ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తే అవసరం అయినా సమయంలో నేనున్నా అని భరోసా కల్పిస్తే అంతకుమించి ధైర్యం ఏముంటుంది చెప్పండి. ఓ గర్భిణీ పట్ల అల్లూరి జిల్లా ఏజెన్సీలో అదే జరిగింది. వైద్య సాయం కోసం వెళ్లి తిరిగి వెళుతున్న సమయంలో పురిటి నొప్పులు. ఆటోలో ప్రయాణం అప్పటికే ఆసుపత్రికి వెళ్లి తిరిగి ప్రయాణం అవుతున్నారు. మార్గం మధ్యలో ఉన్నారు. నొప్పులు ఎక్కువ అవడంతో తోడుగా ఉన్న ఆశ కార్యకర్త ధైర్యం చేసింది. రోడ్డు పక్కనే ఆటో

(మిగతా 2లో)

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు



స్కిల్ డెవలప్‌మెంట్ కేసును కొట్టేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో వాదనలు ముగిసాయి. వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీకోర్టు ధర్మాసనం తిరిగి విచారణను శుక్రవారానికి (అక్టోబర్ 20) కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వాదనలు మిగిలిఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలంటూ ధర్మాసనం సూచించింది. కాగా చంద్రబాబు తరుపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, సీఐడీ తరుపున ముకుల్ రోహత్గీ సుదీర్ఘ వాదనలు వినిపించారు. చంద్ర బాబుకు 17ఎ వర్తించదని సీఐడీ తరపున వాదనలు వినిపించిన ముకుల్ రోహత్గీ అన్నారు. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదితో కూడిన ధర్మాసనం ముందు వాదనలు సాగాయి. దాదాపు గంటన్నర సేపు ఆయన తుదివాద నలు వినిపించారు. వివిధ హైకోర్టులిచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. అవినీతి పరులను కాపాడేందుకు 17ఎ అన్నది రక్షణ కవచం కాదని రోహత్గీ వాదించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు వర్తించకపోయినా ఐపిసిలోని అనేక సెక్షన్ల కింద అభియోగాలు న్యాయని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో రాజకీయ కక్ష సాధింపు అనేది లేదని, అనేక దర్యాప్తు సంస్థలు దీనిపై విచారణ జరుపు తున్నాయని అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చారు.17ఎ సెక్షన్ తర్వాత అమల్లోకి వచ్చినా అది ఖచ్చితంగా

(మిగతా 2లో)

## ప్రభుత్వ టీచర్ నిర్వాకం

### బిడ్డకు జన్మనిచ్చిన మైనర్ బాలిక




తనకల్లు: అభం, శుభం తెలియని ఆ బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు ఓ కామాంధుడు. విద్యా, బుద్ధులు నేర్పాల్సిన ఆ టీచర్ పదహారేళ్లకే తల్లిని చేశాడు. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి గర్భవతిని చేశాడు తెలుగు టీచర్. గుట్టు చప్పుడు కాకుండా ఉన్న ఈ వ్యవహారం కాస్త మైనర్ బాలిక డెలివరీ అవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మైనర్ బాలిక బిడ్డకు జన్మనివ్వడంతో కీచక టీచర్ రాసలీలలు వెలుగులోకి వచ్చాయి. శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను తెలుగు ఉపాధ్యాయుడు మాయమాటలతో లొంగదీసుకున్నాడు. విషయం ఇంట్లో చెప్పొద్దని మైనర్ బాలికను బెదిరించాడు చేసిన తప్పు ఎక్కువ రోజులు ఆగదు, తెలియదు అనుకుంటే పొరపాటే? సరిగ్గా ఇక్కడ అదే జరిగింది. మాయమాటలతో లొంగదీసుకున్న మైనర్ బాలిక గర్భవతి అయి, బిడ్డకు జన్మనివ్వడంతో ఒక్కసారిగా కామాంధుడి రాసలీలలు బట్టబయలయ్యాయి. మైనర్

(మిగతా 2లో)

## వైష్ణవీ దేవి అవతారంలో రాజశ్యామల అమ్మవారు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం మూడోరోజు రాజశ్యామల అమ్మవారు వైష్ణవీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శంఖు, చక్రాలను చేతపట్టిన వైష్ణవీ దేవి అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి అలంకారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వాములు హారతులిచ్చారు. లోక కళ్యాణార్థం విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామల యాగంలో తెలంగాణకు చెందిన రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ దంపతులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య రాజశ్యామలా సమేత చంద్రమౌళీశ్వరులకు ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పీఠార్చన చేసి దివ్య హారతులు ఇచ్చారు. రాజశ్యామల అమ్మవారి సన్నిధిలో శ్రీ చక్రానికి నిర్విరామంగా ఏడు గంటలపాటు నవావరణార్చన నిర్వహించారు. పండిత రత్న డాక్టర్ ప్రభాకర కృష్ణమూర్తి ప్రవచనం ద్వారా అహల్యా శాప వృత్తాంతాన్ని వివరించారు. విశాఖకు చెందిన వి.చిన్నా బృందం జగన్మాతను స్తుతిస్తూ సంగీత కచేరీ నిర్వహించారు. దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ సురేష్, దేవాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కుంకుమ పూజలకు విశేష స్పందన**

శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహిస్తున్న సామూహిక కుంకుమార్చనకు విశేష స్పందన లభించింది. నిత్యం వందలాది మంది మహిళలు, బాలికలు కుంకుమ పూజల్లో పాల్గొంటున్నారు. పండితులు లలితా సహస్ర నామాలను చదువుతూ రాజశ్యామల యంత్రానికి పూజలు చేయిస్తున్నారు. ఏటా నవరాత్రి ఉత్సవాల్లో విశాఖ శ్రీ శారదాపీఠం సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తుంది. అమ్మవారి ప్రీతి కోసం మహిళలు ఈ పూజల్లో పాల్గొంటున్నారు.

## ఓటింగ్ యంత్రాల తనిఖీని పరిశీలన చేసిన కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చినగదిలి ఈవీఎం గొడౌన్లో వున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున మంగళవారం ఉదయం పోలీస్ కమీషనర్ ఏ. రవి శంకర్, జివిఎంసి కమీషనర్ సాయి కాంత్ వర్మలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించి అవసరమైన ఈవీఎంలను సుమారు 30 రోజులపాటు రాజకీయ పార్టీల సమక్షంలో పూర్తిస్థాయిలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ప్రతి యంత్రంలో ఓట్లు వేసి ఏదైనా సాంకేతిక లోపం ఉంటే వాటిని పక్కన పెట్టి, మిగిలిన వాటిని ఆమోదించే ప్రక్రియ అని వివరించారు. బెంగుళూరు నుంచి వచ్చిన బెల్ ఇంజినీర్ల నిర్వహణలో వెబ్ క్యాస్టింగ్, పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య పక్రియ జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రతినిధులు హాజరై ఈవీఎంల సాంకేతికతపై అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈవీఎం కేంద్రంలో మొబైల్ ఫోన్లు నిషేధమని గుర్తింపు కార్డులు ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తారని, సీసీ కెమెరాల్లో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఇండియన్ స్పేస్ స్టేషన్ కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయండి

ఇటీవలి చంద్రయాన్-3, ఆదిత్య L1 మిషన్‌లతో సహా భారత అంతరిక్ష కార్యక్రమాలు విజయవంతమైన నేపథ్యంలో 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష స్టేషన్' ఏర్పాటుతో సహా కొత్త, ప్రతిష్టాత్మకమైన లక్ష్యాలను భారతదేశం ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధానమంత్రి మోదీ శాస్త్రవేత్తలను ఆదేశించారు. 2040 నాటికి చంద్రునిపైకి మొదటి భారతీయుడిని పంపడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మిషన్లను భారత్ శుక్రుడు, అంగారక గ్రహంపైకి చేపట్టనుంది.

ఈ విజన్‌ని గ్రహించేందుకు అంతరిక్ష శాఖ చంద్రుని అన్వేషణ కోసం రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇది చంద్రయాన్ మిషన్ల శ్రేణిని, నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ అభివృద్ధి, కొత్త లాంచ్ ప్యాడ్ నిర్మాణం, మానవ-కేంద్రీకృత ప్రయోగశాలలు, అనుబంధ సాంకేతికతలను కలిగి ఉంటుంది.

వీనస్ ఆర్బిటర్ మిషన్, మార్స్ ల్యాండర్‌తో కూడిన అంతర్ గ్రహ మిషన్ల కోసం కృషి చేయాలని భారతీయ శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారతదేశ సామర్థ్యాలపై ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అధిరోహించడానికి, దేశం నిబద్ధతను మరోసారి నొక్కిచెప్పారు.

### విశాఖ జిల్లా అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలి

అదేవిధంగా వేస్ట్ మేనేజ్మెంట్ పనులు సవ్యంగా జరిగేటట్లు చూడాలని తెలిపారు.

అమ్యూజ్మెంట్, థీమ్ పార్కుల ఏర్పాటు, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాల రూపకల్పన చేయాలన్నారు. టి20, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు విశాఖ నగరంలో నిర్వహించామన్నారు. విశాఖ నగరానికి బీచ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, పలు బీచ్ లను సుందరంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విఎంఆర్డిఎ పరిధిలో పెండింగ్ లో ఉన్న పలు ప్రాజెక్టు లను త్వరత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఎ సెక్రటరీ రంగయ్య, జాయింట్ కమిషనర్ రవీంద్ర, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ వెంటనే నిర్వహించాలి

ఆశలపై నీళ్ల చల్లుతూ.. 3వ కౌన్సెలింగ్ రద్దు చేసి, స్పాట్ అడ్మిషన్లకు మాత్రమే అనుమతిస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది కేవలం కళాశాలల యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చేది మినహా విద్యార్థులకు కాదని మండిపడ్డారు. దీనిపై విద్యాశాఖ మంత్రి గారు, ఉన్నత విద్యామండలి కమిషన్ చైర్మన్ సైతం 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి, తప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎంతోమంది విద్యార్థులు మనస్తాపం చెంది, ఆత్మహత్యకు ప్రయత్నించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు.. తొందరపాటు నిర్ణయాలు, ఆ ధైర్యం వద్దని, సోదరుడిలా అండగా ఉన్నానని భరోసా ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్ ఇప్పటికైనా స్పందించి, వెంటనే ఎంసెట్ 3వ కౌన్సెలింగ్ తేదీలు ప్రకటించి, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

### మరో 2 నెలల్లో ఇంటింటికి తాగునీరు

వరకు రూ.3 కోట్ల నిధులతో 4 కి.మీ మేర కొత్త రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు. మునిమడుగు నుంచి అలేబాదు తండా వరకు రూ.2.5కోట్లతో 5 కి.మీ మేర నూతన రహదారిపై చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాదయాత్ర చేస్తూ ముందుకు సాగారు బుగ్గన.

ప్యాపిలి ప్రారంభోత్సవాల పర్యటనలో భాగంగా మునిమడుగు గ్రామానికి చేరుకున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్థానిక జనం ఘన స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి పాదయాత్ర చేపట్టారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా గార్ల దిన్నె, మునిమడుగు, అలేబాదు, అలేబాదు తాండ ప్రజలతో కలిసి నడుస్తూ ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

డోన్ నియోజకవర్గం వ్యాప్తంగా నీటి సమస్య త్వరలోనే తొలగిపోతుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భరోసా ఇచ్చారు. వర్షం వచ్చినా రాకున్నాఇబ్బంది కలగని విధంగా డిసెంబర్ కల్లా పైప్ లైన్ ద్వారా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ప్యాపిలిలో ఇంటింటికి పుష్కలంగా తాగునీరు అందిస్తామన్నారు. అలేబాద్ గ్రామంలోని సింగిల్ విండో ఛైర్మన్ బాలయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నడిరోడ్డుపైనే గిరిజన మహిళ ప్రసవం

ఆపి ఆ మహిళకు ధైర్యం చెప్పింది. సుఖప్రసవం చేసి తల్లి బిడ్డలు క్షేమంగా ఉండేందుకు సహకారం అందించింది. తన బాధ్యత అయినప్పటికీ కిలోమీటర్ల దూరం వరకు ఆసుపత్రిలో లేని చోట అలా ప్రసవం చేయించాలంటే అలా జరిగింది.

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం రేగుబయలుకి చెందిన వసంత 7 నెలల గర్భిణీ. వైద్య పరీక్షల కోసం రేగుబయల నుంచి లంబసింగి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళింది. భర్త, ఆశ కార్యకర్త ఆమెను తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు ఆమెకు పూర్తయ్యాయి. వైద్య పరీక్షల తర్వాత గ్రామానికి ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. సగం దూరం వచ్చాక.. వసంతకు ఆరోగ్యంలో మార్పు కనిపించింది. చింతపల్లి అటవీ శాఖ కార్యాలయం సమీపంలోకి వచ్చేసరికి ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. వసంత కంగారుపడుతోంది. చెమటలు పడుతూ ఉక్కిరి బిక్కిరి అవుతుంది. ఆ సమయంలో ఆ ఆశ కార్యకర్త ఆమెకు ధైర్యం చెప్పింది. తిరిగి ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే కిలోమీటర్ల దూరం. పోనీ గ్రామానికి వెళ్లాలంటే కూడా ఇంకా చాలా దూరం వెళ్లాల్సి ఉంది. మార్గంమధ్యలో ఎవరి సహకారం లేదు. దీంతో ఇక ఆ ఆశ కార్యకర్త ధైర్యం చేసింది. ఆటో ఆపి రోడ్డు పక్కనే ప్రసవం చేసింది ఆశ కార్యకర్త. సుఖప్రసవం అయ్యేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించింది ఆమె. సింగిల్‌గా సిచ్యువేషన్ హ్యాండిల్ చేసింది. వసంతకు కాన్పు జరిగింది. పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

### చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

ఈ కేసులో వర్తిస్తుందని బాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా ప్రత్యర్థులపై కక్ష సాధించేందుకు ఇలాంటివి ఉపయోగిస్తున్నారని అన్నారు. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ గురించి అనేక సెక్షన్లు, తీర్పులను హరీష్ సాల్వే ప్రస్తావించారు.

### ప్రభుత్వ టీచర్ నిర్వాకం

బాలిక పదవ తరగతి చదువుతున్న సమయంలో తెలుగు టీచర్ ఆమెకు మాయమాటలు చెప్పి లొంగదీసుకుని గర్భవతి చేశాడు. అయితే సదరు మైనర్ బాలిక ఇంటర్మీడియట్ చదువుతుండగా కొద్దిరోజుల నుంచి కాలేజీకి వెళ్లకపోవడంతో పాటు ప్రసవ నొప్పులు రావడంతో మైనర్ బాలిక తల్లిదండ్రులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మైనర్ బాలిక బిడ్డకు జన్మనిచ్చింది. పదహారేళ్ళ వయసులో బిడ్డకు జన్మనివ్వడం ఏంటి అని పోలీసులు ఆరా తీయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సదరు మైనర్ బాలిక పదో తరగతి చదువుతున్న సమయంలోనే తనకల్లు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు టీచర్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయుడు బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో పోలీసులు మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు తనకల్లు ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడుని అరెస్ట్ చేశారు. కామంతో కళ్ళు మూసుకుపోయిన ఆ టీచర్ చేసిన ఘోరానికి ఇంటర్ విద్యార్థిని బలైంది.

**పంచాంగం**

బుధవారం 18-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

**తిథి : శు. చవితి రా. 11.25**
**నక్షత్రం : అనూరాధ రా. 08.32**
**వర్జ్యం : రా. 01.38 ల 03.12**

### పేదరిక నిర్మూలనకే సంక్షేమ కార్యక్రమాలు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఇంటిల్లపాదీ సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్షతో సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, కే కోటపాడు జడ్పిటిసి ఈర్ల అనురాధ చెప్పారు. మంగళవారం దేవరపల్లి మండలంలోని బోయిల కింతాడ, కోటపాడు మండలం చౌడువాడ గ్రామాలలో ఏర్పాటు చేసిన అరోగ్య సురక్ష శిబిరాలను అమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయాన్నారు.

## ఈ నెలాఖరులోగా బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




**విజయనగరం:** ఈ నెలాఖరులోగా ఎస్.సి., ఎస్.టి కులాల బ్యాక్ లాగ్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోషల్ వెల్ఫేర్ డి డి కు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఈ నెల 25 లోగా ఖాళీల వివరాలను, రోస్టర్ పాయింట్లను, పోస్టుల విద్యార్హతలను తదితర సమాచారాన్ని అందించాలని తెలిపారు.

కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ అనధికార సభ్యుల విజ్ఞప్తి మేరకు బ్యాక్ లాగ్ పోస్టుల నియామకానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఖాళీగా నున్న తలయారీ పోస్టుల ను నియమించాలని సభ్యులు కోరగా నోటిఫికేషన్ జారీ చేయడానికి వివరాలను సేకరించాలని డి.ఆర్.ఓ అనితకు సూచించారు. గజపతినగరం కొత్త బగ్గం స్మశాన వాటిక సి సి రోడ్ చంపావతి పరీవాహిక ప్రదేశం అయినందున వర్షాలకు కొట్టుకుపోయిందని రోడ్ వేయించాలని కలెక్టర్ కు సభ్యులు రెట్టంగి గోపాల కోరారు. రహదారి కోసం గడప గడపకు కార్యక్రమం లో ప్రతిపాదనలు పెట్టాలని ఎం.పి.డి.ఓ కు కలెక్టర్ సూచించారు.

అదనపు ఎస్.పి అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ జూన్ నుండి నేటి వరకు జిల్లాలో రెండు ఎస్.టి కేసు లు, 22 ఎస్.సి కేసులు మొత్తం 24 కేసులకు గాను 24,25,000 రూపాయల పరిహారాన్ని అందించడం జరిగిందని తెలిపారు. జూన్ నుండి నేటి వరకు 24 కేసు లు నమోదు కాగా 21 కేసు లు ఇన్వెస్టిగేషన్ లో ఉన్నాయని, కోర్ట్ లో ట్రయల్ లో 1 కేసు ఉందని, 2 కేసు లు రిఫెర్ చేయబడ్డాయని తెలిపారు.

ఈ సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి అనిత, సోషల్ వెల్ఫేర్ డి డి దయానంద్ జిల్లా అధికారులు, కమిటీ అనధికార సభ్యులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

**9393949347**

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

*అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.*

**90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.**
**మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.**
**అందరూ ఆరోగ్యంగా ఉండండి.**



**జనహిత ట్రస్ట్(రి)**
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

విశాఖ సమాచారమ్

బుధవారం 18-10-2023

# నాలుగు మంత్రాలు

మనిషి జీవితం కేవలం తాత్కాలికం. అటువంటి జీవితంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవిస్తూ, జీవిత ప్రయాణాన్ని సాగిస్తుంటారు.

ప్రపంచానికి ఎంతో జ్ఞానాన్ని పరిచయం చేసిన మహాభారతం మనిషి జీవితానికి ఎంతో అర్థాన్ని కూడా వివరించింది.

అయితే ప్రతి వ్యక్తి అనుసరించాల్సిన ఆ నాలుగు మంత్రాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

"సర్వే క్షయాంత నిచాయం: పతనంతఃసమ్రుశ్చాయః"

"సంయోగ విప్రయోగంత మారాతంత చ జీవితమ్"??

ఈ నాలుగు మంత్రాలు చదివి పూర్తిగా అర్థం చేసుకుంటే ఆ వ్యక్తి జీవితం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది.

వీటి అర్థం పరమార్థం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

1. సర్వే క్షయాంత నిచాయంః

ఈ ప్రపంచంలో ఉద్భవించిన ప్రతి ఒక్క వస్తువు చివరికి నాశనం కావాల్సిందే.

అటువంటి వాటి కోసం కొందరు జీవితాంతం కష్టపడి సంపాదిస్తూ ఉంటారు.

వారు ఎలాంటి పనిచేసినా చివరకు మిగిలేది వారు చేసిన మంచి, చెడు మాత్రమేనని మనకు మహాభారతం తెలియజేస్తుంది.

కాబట్టి దురాశతో ఎక్కువ సంపాదనలో మునిగిపోవడం కాకుండా అవసరమైనంత మేరకు మాత్రమే డబ్బును సంపాదించుకోవాలని తెలియజేస్తుంది.

2. పతనంతః సమ్రుశ్చాయః ఈ మంత్రం అర్థం మనం జీవితంలో ఎంత సంపాదించినప్పటికీ, గొప్పలకు పోకుండా ఉండాలి. ఎందుకంటే ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు.

ఒక వ్యక్తి గొప్పగా ఎదిగితే తన కింద ఉన్న వ్యక్తులను ఆదరించేందుకు కృషి చేయాలి.

3. సంయోగ విప్రయోగంత:

ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలో సంయోగం ఉంటే అందుకు తగ్గ వియోగం కూడా ఉంటుంది.

అనుకోకుండా కొంత అదృష్టం మన జీవితంలోకి వచ్చినప్పుడు మనకు తెలియకుండానే ఎంతో సంబరపడతాము.

అలాగే దూరం అయినప్పుడు బాధపడతాము.

మన జీవితంలో సంయోగం, వినియోగం ఉండటం వల్ల ఇలాంటివి జరుగుతూ ఉంటాయి.

4. మారాతంత జీవితమ్

దీని అర్థం పుట్టిన ప్రతి మనిషి మరణించాల్సిందే.

వ్యక్తుల పట్ల ప్రేమ పూర్వకంగా ఉండాలి కానీ, చనిపోయినప్పుడు పశ్చాత్తాపడకూడదు.

ఈ విశ్వంలో జననం, మరణం మాత్రమే వాస్తవమైనవి.

మిగిలినవన్నీ మన జీవితంలో ఏర్పడే తాత్కాలికమైన సంఘటనలు మాత్రమే.

మనిషి ఈ నాలుగు స్తోత్రాలను పఠించి, పాటించడం ద్వారా ఏ వ్యక్తి జీవితంలోనూ ఎటువంటి కష్ట,నష్టాలు ఉండవని మనకు మహాభారతం తెలియ చేస్తుంది.

# వంటా వార్పుకి వెళ్తున్న కసిరెడ్డి ప్రసాద్ హౌస్ అరెస్ట్

**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరిత రాజికీయాలతో చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేయడానికి నిరసనగా టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో వంటా-వార్పు కార్యక్రమం చేపడుతున్నందున ఈ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్‌బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ రాజమండ్రి బయలదేరిన తరుణంలో పోలీసులు అడ్డగించి అక్రమంగా మంగళవారం ఉదయం 6 గంటలకు రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామంలో గల ఆయన ఇంటివద్ద హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కోసం జైలుకు వెళ్ళడానికైనా, ప్రాణాలివ్వడానికైనా టిడిపి కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉన్నారన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుదలను ప్రతిఘటించండి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ బిల్లులు చూడగానే పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని ప్రజలు దీన్ని పూర్తిగా వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాడుగుల నియోజక వర్గం దేవరపల్లిలో ఓ ప్రకటన విడుదల చేసారు. విద్యుత్ వాడకం పెరగటం కాదు. ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని, ప్రజలకు షాక్ నిస్తోందని తెలిపారు.

# ప్రవళిక కేసులో బిగ్ ట్విస్ట్ - కుటుంబ సభ్యుల సంచలన ప్రకటన



ప్రవళిక సూసైడ్ కేసు తెలంగాణలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అశోక్‌నగర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక సూసైడ్‌కు సంబంధించి ఆమె కుటుంబీకులు వాళ్ల వాళ్ల వాగ్మూలాన్ని పోలీసులకు వెల్లడించారు. శివరామ్ అనే యువకుడి వేధింపులతోనే తన కూతురు ప్రవళిక బలవన్మరణానికి పాల్పడిందని ఆమె తల్లి విజయ పేర్కొంది. రాజకీయాల కోసం ప్రవళిక మరణాన్ని వాడుకోవద్దంటూ ప్రవళిక తల్లి, సోదరుడు కోరారు. పరీక్షలు వాయిదా వల్లనే ప్రవిళక చనిపోయినట్లు చెప్పాలని కొందరు నేతలు చేస్తున్న ఒత్తిడిని కుటుంబీకులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. దయచేసి తమను వేధించడం ఆపాలని అందరినీ కోరారు. కాగా, హైదరాబాద్ అశోక్ నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న ప్రవళిక గత వారం ఆత్మహత్య చేసుకుంది. అయితే, పరీక్షల వాయిదా వల్లనే ఆమె చనిపోయిందంటూ పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రవళిక తల్లి సోదరుడు మీడియాతో మాట్లాడారు. ప్రవళిక మరణాన్ని రాజకీయాలకు వాడుకోవద్దంటూ సూచించారు.

**గొడవలు ఉంటే మీరు చూస్కోండి:**

ముందుగా ప్రవళిక తల్లి మర్రి విజయ మీడియాతో మాట్లాడుతూ "మా అమ్మాయి పేరు మర్రి ప్రవళిక. రెండు సంవత్సరాల నుంచి నేను నా బిడ్డను అక్కడ చదివించుకుంటున్నా. నా కొడుకు కూడా అక్కడే చదువుకుంటున్నాడు. మేమే ఎండల కాయ కష్టం చేసి పిల్లలను చదివిస్తున్నాం. మా పిల్లలకు ఆ కష్టం రాకూడదు అని అక్కడ పంపి చదివిపిస్తున్నాం. కానీ, వాడు మా పిల్లను వేధించాడు. వాడి టార్చర్ భరించలేక మా అమ్మాయి కనీసం మాతో కూడా చెప్పుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని శిక్షించాలి. వాడిని బయటకు రాకుండా చేయాలి. నా బిడ్డ కష్టం వేరే వాళ్లకు రాకూడదు. మీకు పార్టీల పరంగా ఏమైనా గొడవలు ఉంటే మీరు చూస్కోండి అంతే కానీ మా కుటుంబాన్ని అందులో లాగకండి. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని మాత్రం బయటకు రానీయకండి. నా బిడ్డ మాదిరిగానే వాడికి శిక్ష వేయండి." అంటూ వాపోయారు.

**మా దగ్గరికి రావొద్దు:**

ప్రవళిక తమ్ముడు కుమార్ మాట్లాడుతూ "అక్క హాస్టల్‌కు నా హాస్టల్‌కు 5 నిముషాల దూరం ఉంటుంది. వారానికి మూడు నాలుగు సార్లు కలిసి మాట్లాడుకుంటాం. ముఖ్యంగా అక్క ప్రవళిక చనిపోవడానికి కారణం శివరామ్ అనే వ్యక్తి వేరే అమ్మాయి వల్ల పరిచయం అయ్యాడు. అప్పటినుండి అక్కకి ఇష్టం లేకపోయినా తనతో మాట్లాడడం, కాల్ చెయ్యడం, హాస్టల్‌కి వచ్చి అందరి ముందు మాట్లాడమని ఇబ్బంది పెట్టడం వల్ల, అక్కకు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆఖరికి అమ్మకు, నాన్నకు, నాకు ఎవరికి చెప్పిన ఏమంటారో ఏం ప్రోబ్లం వస్తుందో ఇంట్లో అని చాలా డిప్రషన్‌లోకి వెళ్ళిపోయి సూసైడ్ చేసుకుంది. ముఖ్యంగా అక్క చనిపోవడానికి కారణం హాస్టల్ దగ్గర చదువుకోవడానికి వెళ్ళినప్పుడు అక్కడ ఏడిపించడం, కాల్ చెయ్యడం, ఫ్రెండ్స్ ఫోన్ నుండి ఇలా వేరే వేరే నెంబర్స్ నుండి కాల్ చెయ్యడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో తెలియక సూసైడ్ చేసుకుంది. అక్కకి ఇప్పుడు న్యాయం జరగాలంటే శివ రామ్ ని ఎక్కడ ఉన్న పట్టుకుని తన అక్క చనిపోయిన్నట్టుగా ఉరితీసి గాని ఎన్ కౌంటర్ గాని చేసి ప్రభుత్వం మాకు న్యాయం చెయ్యాలి. ప్రభుత్వం, కేసీఆర్ చేసారని చెప్తున్నారు కానీ వారు చెయ్యలేదు. గాని మాకు న్యాయం చెయ్యాలనుకుంటే వాడిని శిక్షించాలి. చాలా మంది మాఇంటికి వచ్చి ఏదో ఒకటి చెప్పడం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవని ఏ పార్టీ అవని మా దగ్గరకి రావద్దు" అంటూ కోరారు.

# సీసీటీవీల కోసం వెస్టర్న్ డిజిటల్ పర్పుల్ పోర్ట్‌ఫోలియో తప్పనిసరి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2028 నాటికి 20.9 శాతం సీఏఆర్జీ అంచనాలతో భారతీయ సీసీటీవీ మార్కెట్ వృద్ధి చెందుతోందని, స్మార్ట్ సిటీలు, సమర్థవంతమైన పాలనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని మోర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదిక తెలిపింది. ఈ వ్యవస్థల సామర్థ్యాన్ని నిర్ధారించడం అనేది సరైన నిల్వ పరిష్కారాన్ని ఎంచుకోవడంపై ఆధారపడి ఉంటుంది. సీసీటీవీ సిస్టమ్‌ల కోసం నిల్వ పరిష్కారాన్ని ఎంచుకున్నప్పుడు, అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ఉదాహరణకు, చురుకైన నిర్వహణ హెచ్చరికలతో కూడిన డబ్ల్యుడీ పర్పుల్™ మైక్రో ఎస్డీ కార్డ్ వంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులను తట్టుకోవడానికి, నిర్వహణ, పనికిరాని సమయాన్ని తగ్గించడానికి అధిక ఓర్పుతో ఎంపికలను ఎంచుకోవాలి. ఈ సిస్టమ్‌ల సామర్థ్యాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మరొక నిల్వ పరిష్కారం స్మార్ట్ వీడియో సర్వైలెన్స్ హార్డ్ డిస్క్ డ్రైవ్‌ల (హెచ్డీడీలు) ఉపయోగం. ఈ ప్రత్యేకమైన హెచగడీడీలు 24/7 మానిటరింగ్ రికార్డింగ్ ప్రత్యేక డిమాండ్‌లకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఇవి ప్రామాణిక హెచ్డీడీల కంటే విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. డబ్ల్యుడీ పర్పుల్™ మైక్రో ఎస్డీ కార్డ్ నిఘా హెచ్డీడీ సమగ్రమైన, సమర్థవంతమైన వీడియో నిఘా నిల్వ పరిష్కారాన్ని రూపొందించడానికి కలిసి పని చేస్తాయి.

స్మార్ట్ వీడియో నిఘా ద్వారా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం, సెంట్రల్ స్టోరేజ్ కోసం హెచ్డీడీ వంటి నిల్వ పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వండి. వెస్టర్న్ డిజిటల్ డబ్ల్యుడీ పర్పుల్™ ప్రో హెచ్డీడీ 22టీబీ మోడల్ వంటివి, ఈ ప్రయోజనం కోసం ఒక బలమైన పరిష్కారాన్ని అందిస్తాయి. ఈ నిఘా హెచ్డీడీ 24/7 బహుళ-స్ట్రీమ్, బహుళ-కెమెరా వినియోగం డిమాండ్‌లను తీర్చడానికి రూపొందించబడ్డాయి. నిఘా హెచ్డీడీ లతో సెంట్రల్ స్టోరేజ్‌తో పాటు, ఆన్-కెమెరా స్టోరేజ్ కోసం SD/microSD™ కార్డులను ఉపయోగించడాన్ని పరిగణించండి. ఈ కార్డులు 24/7 మల్టీ-స్ట్రీమ్, మల్టీ-కెమెరా ఉపయోగం కోసం కూడా రూపొందించబడ్డాయి. అవి వ్యక్తిగత కెమెరాలు లేదా నెట్‌వర్క్ వీడియో రికార్డర్‌లలో స్థానిక నిల్వ ఎంపికను అందిస్తాయి.

# జిసిసి నూతన వెబ్ సైట్‌ను ప్రారంభించిన డిప్యూటీ సిఎం పి. రాజన్నదొర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గిరిజనులు, వినియోగదారులు, ఉద్యోగుల కు అవసరమైన శ్రీఘ్ర సేవలు, సమగ్ర సమాచారాన్ని అందించడంతో పాటు జిసిసిసహజ ఉత్పత్తుల మార్కెట్‌ను మరింత విస్తృతం చేసేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) నూతన వెబ్ సైట్ దోహద పడుతుందని ఏపి డిప్యూటి సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమలో జిసిసి నూతన వెబ్ సైట్‌ను రాజన్నదొర బటన్ నొక్కి ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దాండే, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జే.మురళి, జిసిసి వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్, ట్రైకార్ ఎం.డి. రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ చీఫ్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం రాజన్నదొర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో గత నాలుగేళ్ళలో గిరిజనుల సాధికారత సాధనలో జిసిసి అన్యూహ్యామైన, మంచి ఫలాలను గిరిజనులకు అందించిందని అన్నారు.జిసిసి గిరిజనుల నుంచి అటవీ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు చేసి హెూల్ సేల్, రిటైల్ మార్కెట్ లో విక్రయించడంతో పాటు గిరిజనులకు డి.ఆర్.డిపోల ద్వారా రేషన్ సరుకుల సరఫరా, పెట్రోలు బంకుల ఏర్పాటు, వివిధ రాష్ట్రాల్లో రిటైల్ అవుట్ లెట్ల ద్వారా ఉత్పత్తుల విక్రయాలు, వన్ ధన్ వికాస కేంద్రాల ఏర్పాటు, అరకు వ్యాలీ కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో విశేషమైన కృషి చేస్తూ సత్ఫలితాలను సాధిస్తుందని అన్నారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బందికి అభినందనలు తెలియజేసారు.

గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) 2022-23లో తన ప్రధాన కార్యకలాపాల ద్వారా రూ.494.25 కోట్లను గిరిజన ఆర్థిక వ్యవస్థలోకి పంపింది. రూ.75.56 కోట్ల అటవీ మరియు వ్యవసాయ ఉత్పతుల కొనుగోలు చేయడం జరిగినది. ఇంత స్థాయిలో గిరిజన ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గాను గిరిజన సంక్షేమ శాఖ నేతృత్వంలో జిసిసి చేస్తున్న కార్యక్రమాలను సమగ్రంగా అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు జిసిసి సహజ ఉత్పత్తుల మార్కెట్ ను మరింతగా విస్తరించేందుకు ఈ వెబ్ సైట్ విశేషంగా దోహదపడగలదని రాజన్నదొర ఆశాభావం వ్యక్తం చేసారు.

జిసిసి వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో జిసిసి అందిస్తున్న సేవలు, ఖర్చు పెడుతున్న నిధులు, ప్రణాళికలు, ఫలితాలు వంటి వివరాలు అన్ని గణాంకాలతో సహా నూతన వెబ్ సైట్‌లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. జిసిసి గిరిజన ప్రాంతాల్లో సేకరించిన ముడి సరుకులతో పారిశ్రామిక యూనిట్లలో తయారుచేసి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న సహజ ఉత్పత్తుల ఆన్ లైన్ ద్వారా కొనుగోలు చేసే ఆన్ లైన్ షాపింగ్‌తో పాటు సోషల్ మీడియా వేదికలను ఈ నూతన వెబ్ సైట్‌తో అనుసంధానించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిసిసి ప్రధాన కార్యాలయంతో సహా ప్రాంతీయ కార్యాలయాలు, ఉద్యోగుల వివరాలను సమగ్రంగా అందుబాటులో వుంచడంతో పాటు, పారదర్శకత, జవాబుదారీతనం పెంచే చర్యల్లో భాగంగా జిసిసి సిబ్బంది బదిలీలు, ఉత్తర్వుల వివరాలతో పాటు టెండర్లు, నోటీసులు, ప్రకటనలు సమగ్రంగా ఈ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయని వివరించారు.

# ఎవరికోసం ఈ కవిత ?

ఎందుకీ కవిత! ఎవరికోసం?
దేనికి ఇంత ఆరాటం ?ఎవరికై ఈ పోరాటం !
మెదడు వేడెక్కించే ఆలోచనలు
సిగరెట్ చివరి కంటా కాల్చే ఘట్టం
వేడి కాఫీ సేవించి పదినెక్కించే
సునిశిత భావాలు, కాన్సెప్ట్
ఆనాడు కలంపోటుతో కూలే రాజ్యాలు
నేడు మొద్దు బారిన పాళీలు
ధనానికమ్ముడుపోయే కలాలు
అక్షరం ప్రమాదకరమైంది చాలా
అక్షరాలనే భుజిస్తున్న
అత్య అల్పులు అంతటా వారే
నా పదును పాళీ, నిశిత విమర్శ
కలంలో కవితలు, పాళీలో నీతి
ఎవరికి కావాలి ! ఎవరు చదివి
నిష్కల్మషంగా ఆచరించేది!
కూడు, గూడు, గుడ్డ ఈ కవి
ఆవేదన, ఆలోచన
ఎనభైయ్యేళ్ల ఆత్మఘోష
విద్యార్థినీ విద్యార్థులకు
నీతి దూరం, బూతు దగ్గర
అవినీతికి పట్టం కడుతున్న
ప్రభుత్వోద్యోగులు
రాజకీయ నాయకుల హింస
హత్యారాజకీయాలు
డాక్టర్లకి ధనమే మూలం
లాయర్లకు మాయే పరమావధి
అమ్ముడుపోతున్న న్యాయమూర్తులు
అన్నదాతల ఆక్రందనలు, ఆత్మహత్యలు
ఉపాధ్యాయుల ఆవేదన
విద్యార్థుల ప్రవర్తన
తల్లిదండ్రులకి తెగని సమస్య
యువత జల్సా సెల్ఫోన్‌ల
చాటింగులతో సతమతం
త్రాగుబోతు భర్తలతో గృహిణీల సమస్య
కడుపులకు ఆవేదన తమరచనలు
ఆదరించక
ఆశల్ని ఆశయాల్ని
అమ్ముకుంటున్న జర్నలిస్టులు
కాసులకోసం ద్వేషం
స్త్రీలను నేరచరితలుగా
చిత్రీకరిస్తున్న టీవీ సీరియల్స్
ధనాపేక్షతో భారత స్త్రీలను
విదేశాలకు విక్రయిస్తున్న సంస్థలు
స్త్రీలను వేశ్యలుగా మార్చే, మసాజ్
బ్యూటీ పార్లర్ సెంటర్లు
ఎన్నో చీకటి కోణాల్లో
నిరాటంకంగా సాగుతున్న
గంజాయి, మాదకద్రవ్యాల ముఠాలు
ఈ కలుషిత ప్రపంచాన్ని
ఈ పవిత్ర భారతాన్ని
అపవిత్రం చేస్తూ
పరువు ప్రతిష్టలు సర్వనాశనం
చేస్తుంటే ఈ (నా) కవిత ఎందుకోసం ? ఎవరికోసం!
కవి ఆరాట పోరాటాలు దేనికోసం
ఈ అక్షర లక్షల నగ్నసత్యాలు
ఎంతమంది గమనిస్తారు
ఆచరిస్తారు స్వర్ణ భారతం
ఎప్పుడు చూస్తాం!

జి.యస్.కె. సాయిబాబా
7416511995

# నిజాయితీకి మారు పేరు నారా చంద్రబాబు : విజయబాబు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఆయన త్వరగా జైలు నుంచి విడుదలవ్వాలని యలమంచిలి మండల, మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని గ్రామాల్లో గల దేవాలయాలను పాదయాత్రతో దర్శిస్తున్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు మంగళవారం ఆయన పాదయాత్రలో భాగంగా 9వ రోజు మున్సిపాలిటీ పరిధి 2,3వార్డులలో పలు దేవాలయాలను సందర్శించి, కొంత సమయం జలదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, మాజీ జెడ్పీటిసి రాజాన నారాయణమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, జనసేన టౌన్ అధ్యక్షులు బొద్దపు శ్రీను, రూరల్ అధ్యక్షులు లాలం సోము నాయుడు, మాజీ కౌన్సిలర్స్, పండూరి శ్రీను, పిల్లా గంగాధర్, దాడిశెట్టి పైడియ్య, పిల్లా సత్యనారాయణ, తుంపాల గంగాధర్, ఊడి రామకృష్ణ, బోజ జయరాం, కోరుకుండ దేవి శంకర్, పండూరి నానాజీ, పండూరి చిరంజీవి, పిల్లా ఆది బాబు, పండూరి మూలరాజు, గొంది శ్రీను, పిల్లి అప్పలనాయుడు, పండూరు మాణిక్యాలరావు, బండి సూరిబాబు, గణేష్, పూడి మారేసు, తప్పెట్ల శ్రీను, బంగారు దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# దోసకాయలు ఎక్కువగా తింటే కిడ్నీలకు మంచిదేనా



వేసవిలో చాలా మంది దోసకాయలు తింటారు. అదే విధంగా మామూలు రోజుల్లోనూ వీటిని తింటూనే ఉంటారు. వీటిని తినడం వల్ల దాహం తీరుతుంది. ఆకలిగా అనిపించదు. కడుపులో చల్లగా ఉంటుంది. అందుకే వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే వీటి గురించి కొన్ని షాకింగ్ విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**డీహైడ్రేషన్:** దోసకాయ గింజలు ఫైబర్‌కి మూలం. మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉన్న కుకుర్బిటిన్ అనే సమ్మేళనం ఇందులో పుష్కలంగా ఉంటాయి. అయితే దోసకాయలో మూత్ర విసర్జన సమ్మేళన పరిమాణం తక్కువగా ఉంటుంది. కానీ, దోసకాయను ఎక్కువగా తీసుకుంటే అది శరీరంలోని నీటిని అధికంగా బయటకి పంపుతుంది. దీంతో డీహైడ్రేషన్ తలెత్తుతుంది.

**కిడ్నీలకు ప్రాబ్లమ్:** దోసకాయ పొటాషియానికి మంచి మూలం. ఇది రక్తపోటు సమస్యలను తగ్గిస్తుంది. కానీ, ఎక్కువగా తీసుకుంటే హైపర్ కలేమియా వంటి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్, కిడ్నీల ఆరోగ్యం పాడవ్వడం వంటి సమస్యలకి కారణమవుతుంది.

**ఈ దోసకాయలు అసలే వద్దు..** తాజాగా కట్ చేసిన దోసకాయలు కొన్నిసార్లు చేదుగా కూడా ఉంటాయి. ఎందుకంటే దోసకాయల్లో కుకుర్బిటా సిన్స్, టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనియోయిడ్ వంటి రసాయనాలు ఉండొచ్చు. ఇవి దోసకాయలను చేదుగా మారేలా చేస్తాయి. ఈ డేంజరస్ కెమికల్స్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాణాంతకమైన అలర్జీలను కలిగిస్తాయి.

**రక్తనాళాలపై ఒత్తిడి:** దోసకాయల్లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఇది నాళాలలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. ఇది గుండెకి రక్తాన్ని పంపింగ్ చేసే రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక ద్రవం తీసుకోవడం నాళాల ఒత్తిడిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకి కారణమవుతుంది.

**చివరిగా :** దోసకాయలు మంచివే. కానీ, అవి చేదుగా ఉన్నప్పుడు తినడం, తినాల్సిన వాటి కంటే ఎక్కువ తినడం వల్ల మంచి కంటే ఆరోగ్యానికి నష్టం జరుగుతుంది. ఇదే సూత్రం అన్ని ఆహార పదార్థాలకి వర్తిస్తుంది.

# ఛాతీ ఆరోగ్యానికి పసుపు

ఛాతీలో చేరిన కఫం చాలా మందిని చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. కానీ తరచుగా దాన్ని ఎలా తొలగించాలి అనేది చాలా మందిని ప్రభావితం చేసే విషయం. అయితే సమస్య చిన్నగా ఉన్నప్పుడు ఆసుపత్రికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు.

ఛాతీ రద్దీ సాధారణ రద్దీ కంటే చాలా తీవ్రమైన పరిస్థితి. దీనిని పరిష్కరించడానికి ఏమి చేయాలో తరచుగా గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఛాతీలో కఫం తరచుగా శ్వాస లోపం మరియు ఛాతీ నొప్పి యొక్క అసౌకర్యాన్ని తీవ్రతరం చేస్తుంది.

పసుపు అందించే ఆరోగ్య సౌలభ్యాలు మరేదీ లేదని చెప్పొచ్చు. ఇది విషానికి కూడా అనేక విధాలుగా సంక్షోభం అని చాలా మందికి తెలియదు. ఆరోగ్యానికి చేటు చేసే ఛాతీలో కఫాన్ని పోగొట్టుకోవడానికి పసుపును ఉపయోగించవచ్చు. ఛాతీ ఇన్ఫెక్షన్ల చికిత్సకు పసుపు ఉత్తమమైనది.

పసుపు ఆరోగ్య పరంగా అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కఫం కోసం పసుపును ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో గమనించాలి. గోరువెచ్చని నీటిలో ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మూడు నాలుగు రోజులు ఈ నీళ్ళు తాగితే కఫకట్టు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఛాతీలో ఏదైనా పెద్ద కఫాన్ని తొలగిస్తుంది.

పసుపులాగే అల్లం కూడా ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల కఫమే కాకుండా అనేక ఇతర వ్యాధులకు పరిష్కారాలు కనుగొనవచ్చు. ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ పవర్ చాలా ఉంది.

కావలసిన పదార్థాలు ఐదు లేదా ఆరు అల్లం ముక్కలు, ఒక టీస్పూన్ ఎండుమిర్చి, ఒక టీస్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. నీటిని వేడి చేసి అందులో అల్లం వేసి మరిగించి వీలైనంత వరకు నీటిని వడకట్టాలి. తర్వాత అందులో కాస్త తేనె మిక్స్ చేసి తినాలి. ఇది ఛాతీలో కఫం వదిలించుకోవడానికి సహాయ పడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్య సంరక్షణ మరియు అందం రెండింటికీ ఉపయోగించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కఫం చికిత్సకు కూడా ఉపయోగించవచ్చు. ఇది ఛాతీలో కఫం నుండి త్వరగా ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రమాదకరమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితికి ఇది త్వరిత పరిష్కారం.

ఆరోగ్య రక్షణ కోసం మరియు ఛాతీ రద్దీని తగ్గించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రతిరోజూ మీ బుగ్గలపై రుద్దండి. ఇది అన్ని కఫం మరియు జలుబు



సమస్యలను నయం చేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుంది.

ఇది కాకుండా, ఛాతీలో కఫం వదిలించుకోవడానికి పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే పద్ధతులు అనడంలో సందేహం లేదు.

మరొక పరిష్కారం ఆవిరి పట్టుకోవడం. ఇది మనమందరం చేసే పని, కానీ మనం కొద్దిగా భిన్నమైన రీతిలో ఆవిరిని పట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం. ఆవిరి పట్టాలంటే కొద్దిగా కర్పూరం తులసిని ఐదు కప్పుల నీళ్లలో వేసి ఆవిరి మీద ఉడికించాలి. ఇది కఫాన్ని వదులుతుంది. ఈ ఆవిరి సంగ్రహణ పెద్ద అస్థిరమైన కఫాన్ని కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

# రోజుకు ఎన్ని నీళ్లు తాగాలో ఫార్ములా చెప్పిన ఎక్స్‌పర్ట్స్



మనం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి రోజూ తగినంత నీరు తాగడం తప్పనిసరి. నీరు మనల్ని హైడ్రేట్‌గా ఉంచి, శరీరంలోని మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. అయితే, శరీరాన్ని శుభ్రపరచడానికి ఎంత నీరు త్రాగాలి? అనే ప్రశ్నకు చాలా మంది దగ్గర సమాధానం ఉండదు. నీరు తక్కువగా తాగినా? ఎక్కువగా తీసుకున్నా ఆరోగ్యానికి నష్టం జరిగే అవకాశం ఉంది.

సరిపడా నీళ్లు తాగితే ఈ లాభాలు ఉంటాయి. నీరు శరీరంలో అనేక విధులు నిర్వహిస్తుంది. కణాలకు పోషణ, ఆక్సిజన్ పంపిణీ చేస్తుంది. మూత్రాశయం, శరీరం నుండి మురికిని (బాక్టీరియా, టాక్సిన్స్) తొలగిస్తుంది. సరైన జీర్ణక్రియ మలబద్ధకాన్ని నివారిస్తాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీర భాగాలు, కణజాలాలను రక్షిస్తుంది. సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేస్తుంది. సరిపడా నీళ్లు తాగకపోతే నష్టాలు. కిడ్నీ సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ సమస్య, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సంబంధమై న సమస్యలు, శరీరం తాజాదనాన్ని కోల్పోవడం, అధిక బరువు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు మొదలైన సమస్యలు ఎదురవుతాయి.

**నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వచ్చే నష్టాలు:**

మీరు నీరు ఎక్కువగా త్రాగితే, అది ఓవర్‌హైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీని వల్ల తరచుగా మూత్రవిసర్జన, శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లేకపోవడం, వికారం, చేతులు, కాళ్ల రంగులో మార్పు, కండరాల తిమ్మిరి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు ఉన్నాయి.

**ఎన్ని నీళ్లు తాగాలి:**

మన వయస్సు, శారీరక శ్రమ, జండర్, ఉష్ణోగ్రత, శరీర బరువుపై మనం ఎన్ని నీళు తాగాలో ఆధారపడి ఉంటుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పేర్కొంది. తి గంటకు 2 నుంచి కప్పుల నీరు త్రాగాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. వాతావరణం వేడిగా ఉంటే, రు వ్యాయామం చేస్తుంటే వాటర్ క్వాంటిటీ ఇంకా పెంచాలి. ఒక ఆరోగ్యకరమైన మనిషి ఒక రోజులో 2-3 లీటర్ల నీరు త్రాగాలి.

**మీ యూరిన్‌ను టెస్ట్ చేయండి:**

మన యూరిన్ రంగు మన ఆరోగ్యం గురించి చెబుతుంది. మన యూరిన్ ముదురు రంగులో ఉంటే అది డీహైడ్రేషన్‌కు సంకేతం. అదే సమయంలో, తరచుగా క్లియర్‌గా యూరిన్ వస్తే ఓవర్- హైడ్రేషన్‌కు కారణం.

# జుట్టు పెరగడానికి మరియు చుండ్రు తగ్గించడానికి జుట్టుకి గ్లిజరిన్ ఎలా ఉపయోగించాలి

గ్లిజరిన్ బ్యూటీ కేర్ ప్రొడక్ట్స్‌లో ఉపయోగించే ఒక గొప్ప పదార్థం. ఇది షాంపూలు, కండిషనర్లు, సబ్బులు, బాడీ లోషన్లు మొదలైన వాటిలో కూడా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. గ్లిజరిన్ వాతావరణం నుండి తేమను తీసి జుట్టులో ఉంచడానికి సహాయపడుతుంది.

గ్లిజరిన్ స్కాల్ప్‌కు తేమను అందించి, ఆరోగ్యవంతమైన జుట్టును ప్రోత్సహిస్తుంది. పొడి మరియు దురద స్కాల్ప్ కోసం ఇది విలువైనది. గిరజాల మరియు మందపాటి జుట్టుతో సహా అన్ని రకాల జుట్టుకు గ్లిజరిన్ అనుకూలంగా ఉంటుంది.

జుట్టుకు గ్లిజరిన్ ప్రయోజనాలు తేమను నిలుపుకుంటుంది. చర్మం వలె, జుట్టుకు తేమ అవసరం. గ్లిజరిన్ జుట్టు మరియు స్కాల్ప్‌లను హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఇది వాతావరణం నుండి తేమను జుట్టులోకి లాగడం ద్వారా జుట్టును మృదువుగా మరియు తేమగా చేస్తుంది. జుట్టు పొడవును మెరుగు పరుస్తుంది. గ్లిజరిన్ జుట్టును బాగా హైడ్రేట్ చేస్తుంది కాబట్టి, జుట్టు చిట్లిపోకుండా చేస్తుంది మరియు జుట్టు పొడవును పెంచుతుంది.

**జుట్టు కోసం గ్లిజరిన్ యొక్క ప్రయోజనాలు:** తల దురదను నివారిస్తుంది. గ్లిజరిన్‌ను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల తల పొడిబారడం మరియు దురదను నివారించవచ్చు. చుండ్రును నివారిస్తుంది, చుండ్రు అనేది చాలా మందికి సాధారణ సమస్య. మీరు చుండ్రును వదిలించుకోవడానికి గ్లిజరిన్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. స్ప్లిట్ ఎండ్‌లను నివారిస్తుంది. గ్లిజరిన్ ఆధారిత హెయిర్ స్ప్రేని రోజూ ఉపయోగించడం వల్ల చివర్లు చీలిపోవడాన్ని నివారించవచ్చు. జుట్టుకు పోషణ కోసం హెయిర్ వాష్ తర్వాత గ్లిజరిన్ హెయిర్ స్ప్రేని ఉపయోగించండి.

గ్లిజరిన్ హెయిర్ స్ప్రే ఈ హెయిర్ స్ప్రే చేయడానికి మీకు స్ప్రే బాటిల్, నీరు, రోజ్ వాటర్, ఎసెన్షియల్ ఆయిల్ మరియు గ్లిజరిన్ అవసరం. కంటైనర్‌లో 1/4 వంతు నీరు నింపి, 1/2 కప్పు రోజ్ వాటర్ వేసి, 2-3 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల గ్లిజరిన్ వేసి బాగా షేక్



చేయండి. మీ జుట్టును తడి చేసి, మీ జుట్టు మీద అప్లై చేయండి మరియు మీ జుట్టును దువ్వెన చేయండి. ఇలా చేయడం వల్ల పొడిబారిన మరియు చిట్లిన జుట్టుకు పోషణ లభిస్తుంది. మీకు ఆయిల్ స్కాల్ప్ ఉంటే, మీ జుట్టు పొడవు మరియు చివర్లలో మాత్రమే ఉపయోగించండి.

గ్లిజరిన్ మరియు గుడ్డు హెయిర్ మాస్క్ దీని కోసం మీకు ఒక గుడ్డు, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్ అవసరం. అన్ని పదార్థాలను కలపండి మరియు హెయిర్ బ్రష్‌ని ఉపయోగించి జుట్టుపై సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును బాగా కడగాలి.

కండీషనర్‌కు గ్లిజరిన్ జోడించండి 100ml సీసా కండీషనర్‌కు 20ml గ్లిజరిన్ జోడించండి. బాటిల్‌ని బాగా కదిలించి కలపాలి. ఎప్పటిలాగే మీ జుట్టుకు కండీషనర్ ఉపయోగించండి. జుట్టును సమర్థవంతంగా హైడ్రేట్ చేయడానికి కండీషనర్‌ను కడిగే ముందు ఎల్లప్పుడూ కనీసం 3-4 నిమిషాలు వేచి ఉండండి.

గ్లిజరిన్ మరియు తేనె మాస్క్ సమాన పరిమాణంలో తేనె మరియు గ్లిజరిన్ కలపండి. హెయిర్ బ్రష్ ఉపయోగించి జుట్టుకు సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు మృదువైన మరియు మృదువైన జుట్టును పొందవచ్చు.

అలోవెరా, గ్లిజరిన్ ఇది మీ జుట్టుకు చికిత్స చేయడానికి గ్లిజరిన్‌ని ఉపయోగించే మరొక మార్గం. ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్‌లో 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ మిక్స్ చేసి 3-4 నిమిషాల పాటు తలకు మృదువుగా మసాజ్ చేయండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పరిమాణం పెరుగుతుంది.

కాస్టర్ ఆయిల్ మరియు గ్లిజరిన్ ఆముదం మరియు గ్లిజరిన్ యొక్క పోషక లక్షణాలతో, ఈ మాస్క్ మీ జుట్టును మృదువుగా మరియు తేమగా ఉంచుతుంది. గ్లిజరిన్ మరియు ఆముదం ఒక్కొక్కటి 5 టేబుల్ స్పూన్లు తీసుకుని బాగా కలపాలి. జుట్టు పొడవు మీద దీన్ని వర్తించండి. 20 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

రోజ్మేరీ ఆయిల్ మరియు గ్లిజరిన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది సహజమైన మార్గం. 2 కప్పుల నీటిని తీసుకోండి, కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మరియు 2 టీస్పూన్ల గ్లిజరిన్ జోడించండి. స్ప్రిట్జర్ బాటిల్‌లోకి మార్చండి మరియు దానిని తలపై పూయండి. వెడల్పాటి పంటి దువ్వెనతో జుట్టును దువ్వండి. షాంపూ ఉపయోగించకుండా ఒక గంట తర్వాత మీ జుట్టును కడగాలి. జుట్టు పెరుగుదలను వేగవంతం చేయడానికి వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేయండి.

గ్లిజరిన్, తేనె, గుడ్డు, ఆముదం, కొబ్బరి నూనె మరియు ఆలివ్ ఆయిల్ మాస్క్ డ్రై మరియు డ్యామేజ్డ్ హెయిర్‌కి ఇది పోషకమైన హెయిర్ మాస్క్. 2 టేబుల్ స్పూన్ల ఆముదం, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ గ్లిజరిన్, 1 గుడ్డు మరియు 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి తలకు మరియు జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను బాగా కడగాలి.

# యాపిల్ సైడర్ వెనిగర్ తాగుతున్నారా



యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. అయితే, దీనిని తీసుకోవడం వల్ల జంతువులు, మనుషులల్లో ఎన్నో ఎఫెక్ట్స్ ఉంటాయి.

**యాంటి మైక్రోబియల్ బెనిఫిట్స్ :**

యాపిల్ సైడర్ వెనిగర్ దాని యాంటీ మైక్రోబయల్ లక్షణాల కోసం వాడతారు. అయితే ఇటీవలి అధ్యయనాలు ఈకోలి వంటి బ్యాక్టీరియాను తగ్గించడంలో ప్రభావాన్ని చూపించాయి. అయినప్పటికీ అంటు వ్యాధులను తగ్గించడంలో ఇదొక్కటే పరిష్కారం కాదని కూడా అధ్యయనం చెబుతోంది.

**బరువు తగ్గుతారా ?**

యాపిల్ సైడర్ వెనిగర్ బరువు తగ్గిస్తుందని ఎక్కడ నిర్ధారణ కాలేదు. కానీ, కొన్ని అధ్యయనాలు యాపిల్ సైడర్ వెనిగర్ గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, లిపోలిసిస్ పెరుగుదల అంటే కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ఆహారం, వ్యాయామం లేకుండా యాపిల్ సైడర్ వెనిగర్‌మాత్రమే తీసుకుంటే లాభం లేదు.

**యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల నష్టాలు :**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో అధికంగా ఆమ్లత్వం ఉంటుంది. ఈ కారనంగా గర్భిణీ, పాలిచ్చే తల్లులకి అంత మంచిది కాదు. దంతాలలో ఉండే ఎనామెల్‌కి అస్సలు మంచిది కాదు. దీనిని తీసుకున్న తర్వాత దంతాల ఎనామెల్‌కి నష్టం జరిగిందని ఎలుకల్లో చేసిన అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ.. మనుషులపై చేసిన ఏ పరిశోధన నిరూపించలేదు. యాపిల్ సైడర్ వెనిగర్‌ని డైరెక్ట్‌గా ఎప్పుడు తీసుకోకూడదు. ఓ గ్లాస్ నీటిలో కొద్ది పరిమాణంలో కలిపి దానిని మాత్రమే తాగాలి.

**జీర్ణ సమస్యలు :**

కొద్ది మందికి యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వల్ల అజీర్ణ సమస్యలు తలెత్తుతాయి. వారికి వికారంగా అనిపిస్తుంది. అందుకే అటువంటి వారు దానిని తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తీసుకోవాలంటే :**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో ఎక్కువగా ఆమ్లత్వం ఉంటుంది. కానీ, దీని వల్ల కొంతమందికి ఇబ్బంది కలుగుతుంది. అయితే నీటిలో కలిపి తాగితేనే మంచిది. 1 చెంచాడు యాపిల్ సైడర్ వెనిగర్‌ని ఓ గ్లాసు నీటిలో కలపండి. భోజనానికి 15 నుంచి 20 నిమిషాల ముందు దీనిని తాగడం మంచిది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు? డయాబెటిస్ ఉన్నవారికి మంచిదేనా?



జొన్న రొట్టెలు ఆరోగ్యానికి మంచివంటారు. మన భారతదేశంలో జొన్నలను బాగానే పండిస్తుంటారు. గతంలో కంటే ఈ మధ్య కాలంలో జొన్న రొట్టెలను తినేవారి సంఖ్య పెరిగిపోయింది. ఎందుకంటే జొన్నల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చపాతీ మాత్రమే తినేవాళ్లు ఇప్పుడు జొన్న రొట్టెలను తినేందుకు ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం అనే చెప్పాలి. జొన్న రొట్టెల వల్ల ఎముక బలంగా ఉంటాయి. జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జొన్నల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దాని వల్ల గుండె జబ్బులు రాకుండా స్ట్రోక్ రాకుండా ఉంటాయి. అందుకు క్రమం తప్పకుండా జొన్న రొట్టెలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**జొన్నరొట్టెలతో ప్రయోజనాలు:**

జొన్నల్లో గ్లూటెన్ ఉండదు. ఫైబర్ అధికంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే గుణం ఉంది. జొన్నల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 వంటివి ఉండటం వల్ల ఎముకలకు ఎంతో బలం. బరువు తగ్గాలనుకునేవారికి జొన్నలు ఎంతో ఉపయోగకరం. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. జొన్న రొట్టె గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. జొన్నల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉండే విధంగా చేస్తుంది. అలాగే రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత నుంచి బయటపడవచ్చు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్ :**

జొన్నలతో డయాబెటిస్ ఉన్నవాళ్లకు షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జొన్న రొట్టె డయాబెటిక్స్‌కు ఎంతో మేలు చేస్తుంది. జొన్నల్లో ప్రోటీన్స్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, మల బద్ధకం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటు గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

# శ్రీ క్షేత్రం లో ధాన్యలక్ష్మీ దేవికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధాన్యలక్ష్మీకి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా ధాన్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నాలుగో రోజు- లలితాదేవి

**శ్లోకం: ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం,**
**బింబాధరం పృథులమౌక్తిక శోభినాసమ్ అకర్ణ**
**దీర్ఘనయనం మణికుండలాఢ్యం, మందస్మితం**
**మృగమదోజ్జ్వల ఫాలదేశమ్!**



త్రిపురాత్రయంలో లలితాదేవి రెండో శక్తి. దేవీ ఉపాసకులకు ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపంలో ఐదో రోజున దర్శనమిస్తుంది. లక్ష్మీ సరస్వతులు ఇరువైపులా నిలబడి వింజామరలు వీస్తుండగా శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా కొలువు దీరుతుంది. చెరుకుగడ, విల్లు, పాశాం కుశాలను ధరించి భక్తులకు వరాలిస్తుంది. లలితాదేవి విద్యా స్వరూపిణి. మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. దేవి అనుగ్రహం కోసం సువాసినీ పూజ చేయాలి. సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి లలితాదేవి.

నాలుగో రోజు- అన్నపూర్ణదేవిగా అలంకారంలో భక్తులను అనుగ్రహించే పరా శక్తికి మినప గారెలు, మొక్కజొన్న వడలు కూడా నైవేద్యం పెడతారు.

# వైసిపి పై కిమిడి ఫైర్



చంద్రబాబు ఆత్మవిశ్వాసం, మనోస్థైర్యం దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని, 40 రోజులుగా టీడీపీ అధినేతను జైల్లో పెట్టిన ముఖ్యమంత్రి, వైసీపీ ప్రభుత్వం, కావాలనే చంద్రబాబు ఆరోగ్య సమాచారం బయటకు తెలియనీయకుండా వైద్యుల్ని, జైలు అధికారుల్ని కట్టడి చేస్తోందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు చెప్పారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే మీకోసం...!

"చంద్రబాబుని మానసికంగా, భౌతికంగా దెబ్బతీయాలన్న కుట్రలు తాడేపల్లి ప్యాలెస్ నుంచే జరుగుతున్నాయి. చంద్రబాబుకి జైల్లో 14వ తేదీన వైద్యపరీక్షలు నిర్వహించిన వారు, నేటికీ ఆ పరీక్షల వివరాలు ఎందుకు బయటపెట్టలేదు? చర్మ సంబంధిత సమస్యతో బాధపడుతున్నవ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహిస్తే, వాటికి సంబంధించిన రిపో ర్టులు బయట పెట్టకపోవడాన్ని కుట్ర అనక ఏమనాలి? సొంత బాబాయ్‌ను తన రాజకీయ ప్రయోజనాల కోసం చంపించిన వ్యక్తి, చంద్రబాబులాంటి గొప్ప నాయకుడి విష యంలో కుట్రలు చేయకుండా ఉంటాడా? ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలకు నాంది పలుకుతుంటే, సకల శాఖల మంత్రేమో వాటిని అమలుచేయడంపై దృష్టి పెడుతున్నాడు. వారిద్దరి మాటలు చేతలు చూస్తుంటే, వారు పూర్తిగా తాము ఉన్న స్థానాలు, వాటి తాలూకా బాధ్యతల్ని పూర్తిగా విస్మరించారని అర్థమవుతోంది. తమ కుట్రల కోసం రాజ్యాంగ వ్యవస్థలనే వినియోగించుకునే స్థాయికి వారు దిగజారారు.

చంద్రబాబు ఆరోగ్యం బాగుంటే, గతంలో వైద్యులు పరీక్షించిన వెంటనే ఆయన ఆరోగ్య సమాచారం ఎందుకు బయటపెట్టలేదు?

చంద్రబాబు ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికలు బయటపెట్టాలని ఆయన కుటుంబ సభ్యులు కోర్టుల్ని ఆశ్రయించారు. వైద్యనివేదకలు బయటపెట్టకుండా కుట్రలు ఎందుకు చేస్తున్నారు? జైలు అధికారులు తాడేపల్లి ఆదేశాల ప్రకారమే చెప్పాల్సిన విషయాలు మాత్రమే బయటకు చెబుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుంటే, ఆయన్ని పరీక్షించిన వెంటనే ఆ పరీక్షల ఫలితాలు, వాటికి సంబంధించిన వైద్యనివేదికలు ఎందుకు బయటపెట్టలేదు? మాజీ ముఖ్యమంత్రి విషయంలోనే ఇలా వ్యవహరిస్తే, ఇక సామాన్యుల విషయంలో ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించిన నివేదికల్ని బయటపెట్టాలని టీడీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.

కోర్టు చెప్పకముందు చంద్రబాబుని పరీక్షించిన వైద్యులు చెప్పిన అంశాలను జైలు అధికారులు ఎందుకు పెడచెవిన పెట్టారు?

న్యాయస్థానం ఆదేశించే వరకు చంద్రబాబుకి జైలు అధికారులు ఎందుకు ఏసీ సౌకర్యం కల్పించలేదు? కోర్టు కలగచేసుకోకముందు చంద్రబాబుని పరీక్షించిన వైద్యులు చెప్పిన అంశాలను జైలు అధికారులు ఎందుకు బేఖాతరు చేశారు? చంద్రబాబు ఇప్పటికే 5 కిలోల బరువుతగ్గారని చెబుతున్నారు. దానిపై వైద్యులు ఏంచెప్పారు.. జైలు అధికారులు ఆ సమాచారం ఎందుకు దాచారు? ఇలాంటి అనేక ప్రశ్నలకు ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి. చంద్రబాబు విషయంలో వ్యవహరిస్తున్న తీరు చూశాకే ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం, ఆయనపై కుట్రలు చేస్తున్నాయని అర్థమైంది. అధికారం చేతిలో ఉందని రాజకీయ కుట్రలకు పాల్పడితే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగినవిధంగా బుద్ధి చెబుతారు.

చంద్రబాబు దోషికాదని స్వయంగా న్యాయమూర్తే చెబితే, జైళ్లశాఖ డీఐజీ ఆయన అందరిఖైదీల్లాంటి వాడే అని ఎలా అంటాడు?

చంద్రబాబు ఆరోగ్యంపై, జైల్లో ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడాన్ని సమర్థించు కుంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అవహేళనగా మాట్లాడటాన్ని ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నాం. జైళ్ల శాఖ డీఐజీ చంద్రబాబుని తోటి ఖైదీల్లానే చూస్తామని ఎలా చెబుతారు? స్వయంగా న్యాయమూర్తే చంద్ర బాబు దోషి కాదని, ఆయన కేవలం రిమాండ్‌లో మాత్రమే ఉన్నారంటే, డీఐజీ నోటికొచ్చినట్టు ఎలా మాట్లాడతాడు? 40 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికలు వెంటనే బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు వ్యక్తిగత వైద్యులతో ఆయనకు వైద్యసేవలు అందించాలని, ఆయన్ని తక్షణమే ప్రముఖ కార్పొరేట్ వైద్యశాలకు తరలించి, అక్కడ మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

ముఖ్యమంత్రి ఎన్ని ఆంక్షలు పెట్టినా ప్రజలు భువనేశ్వరిని కలవడం ఖాయం ఆమె వారితో మాట్లాడి, వారి బాధలు తెలుసుకోవడం తథ్యం.

భువనేశ్వరిని కలవడానికి వెళ్లే వారిపై ప్రభుత్వం ఆంక్షలు ఎందుకు పెడుతోంది? ఆమెకు మద్దతుగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేకే, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారా? భువనేశ్వరిని కలవడానికి కొల్లురవీంద్ర సారథ్యంలో బీసీలు బయలుదేరితే, ఆయన్ని అక్రమంగా నిర్బంధిస్తారా? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్లే ఇలాంటి అర్థంపర్థంలేని ఆంక్షలు రాష్ట్రంలో అమలుచేస్తున్నారు. జగన్ సభలకు అంగన్ వాడీలను, డ్వాక్రామహిళల్ని, ఇతరుల్ని బలవంతంగా తరలించినా, బీర్లు బిర్యానీలు అందించినా వారు ఎవరూ సభ ముగిసేవరకు నిలబడటం లేదు. ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభం కాగానే బారికేడ్లు దూకి మరీ పారిపోతు న్నారు. ప్రజలు తనను పట్టించుకోకుండా, చంద్రబాబుని ఆయన కుటుంబ సభ్యుల్ని పట్టించుకోవడాన్ని, వారి గురించి ఆలోచించడాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే టీడీపీ నేతలతో పాటు, భువనేశ్వరికి మద్ధతు తెలపడానికి వెళ్లే ప్రజల్ని కూడా నిర్బంధిస్తున్నారు. ముఖ్యమంత్రి, పోలీస్ శాఖ తీరు చూశాక ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా లేక పాకిస్థాన్‌లో ఉన్నామా అనే సందేహం కలుగుతోంది. ముఖ్య మంత్రి ఆంక్షలకు భయపడేవారు ఎవరూ లేరు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ప్రజా స్పందన విషయంలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తే మంచిది. భువనేశ్వరిని కలవడాని కి ప్రజలు వెళ్లడం ఖాయం ఆమె వారితో మాట్లాడటం తథ్యం. జగన్ నోరు మంచిదైతే కదా ఆయన మంత్రులు, సకల శాఖల మంత్రి నోటిమాట సక్రమంగా ఉండటానికి. ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీనేతలు అందరికీ ప్రజలపై ఒక చులకన భావం ఉంది. చంద్రబాబు నాయుడి లాంటి నాయకుడిని ఉద్దేశించి సిగ్గు లేకుండా మాట్లాడే వారంతా ఆత్మపరిశీలన చేసుకోవాలి." అని కళా వెంకట్రావు హితవు పలికారు.

# తనకు తాను తటస్థ శిఖామణిగా చెప్పుకునే వ్యక్తి ఉండవల్లి అరుణ్ కుమార్



**రాజమహేంద్రవరం, (విశాఖ సమాచారమ్):** తనకు తాను తటస్థ శిఖామణిగా చెప్పుకు తిరిగే వ్యక్తి ఉండవల్లి అరుణ్ కుమార్ అని, ఈమధ్య కాలంలో నిస్సిగ్గుగా తన ముసుగు తొలగించారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు విషయంలో సీబీఐ విచారణ కావాలని ఇటీవల హైకోర్టులో ఉండవల్లి వేసిన పిటిషన్ తాడేపల్లిలో తయారైనదేనని ఆయన ఆరోపించారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రపంచమంతా పైసా అవినీతి జరగలేదు, కొన్ని లక్షల మందికి శిక్షణ ఇచ్చి యువత జీవితాలను బాగు చేసిన ప్రాజెక్టుగా అంతా చెప్తున్నారు. వేల మంది ఈ స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ల ద్వారా నైపుణ్య శిక్షణ తీసుకుని మంచి ఉద్యోగాలు పొంది తమ జీవితాలు బాగుచేసుకున్నారు. చంద్రబాబు చేపట్టిన స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచింది. యువతంతా ప్రశంసిస్తున్నారు. కేపీఎంజీ లాంటి సంస్థలు కూడా వారి నివేదికలో ఈ స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టును కేసు స్టడీగా తీసుకోవడంతో పాటు నీతి ఆయోగ్ కూడా ప్రసంశించింది. ఈ ప్రాజెక్టు గురించి అందరూ గొప్పగా మాట్లాడి కీర్తిస్తుంటే ముసుగు వీరుడు అరుణ్ కుమార్ మాత్రం బురద జల్లుతున్నారు. వైసీపీ చేసే అన్ని అవినీతి పనులకు వత్తాసు పలుకుతూ అకారణంగా బురద జల్లుతూ సీబీఐ విచారణ అడుగుతున్నారు.

ఇటీవల 250 పేజీలకు పైగా ఉన్న పిటిషన్‌ను హైకోర్టులో అరుణ్ కుమార్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విమర్శలు రావడంతో రెండు రోజుల క్రితం మళ్లీ మీడియా సమావేశం పెట్టి తాను చేసిన పనిని సమర్థించుకున్నారు. ముసుగు వీరుడు అరుణ్ కుమార్ వేసిన పిటిషన్ ఆధారంగా ఆయనకే కొన్ని ప్రశ్నలు వేస్తున్నా. ఆయన హైకోర్టులో వేసిన తాడేపల్లి ప్యాలెస్‌లో సిద్ధం చేసిన పిటిషన్ అని రుజువు చేస్తున్నా. రాష్ట్రంలో అసలు స్కిల్ డెవలెప్మెంట్ కేంద్రాలు లేవు, సెంటర్లలో పరికరాలు రాలేదు, ఏమీ లేని ప్రాజెక్టుతో వందల కోట్ల అవినీతి జరిగిందని ఉండవల్లి మాట్లాడారు. "అరుణ్ కుమార్ గారూ... మీరు పిటిషన్ వేసినప్పుడు కనీసం చదువుకోవాలి కదా.. తాడేపల్లి ప్యాలెస్ పిటిషన్ పంపిందని గుడ్డిగా సంతకాలు చేస్తారా? మీరు వేసిన పిటిషన్‌లో థర్డ్ పార్టీ ఆడిట్ స్కిల్ డెవలెప్మెంట్ కేంద్రాలు అన్నింటినీ పరిశీలించింది, వారి పరిశీలనలో కొన్ని మాయమయ్యాయని కనుగొన్నారు, అందుకు వాటిమీద సీబీఐ దర్యాప్తు జరపాలని హైకోర్టులో వేసిన పిటిషన్‌లో ఉండవల్లి కోరారు. ఇదే పిటిషన్‌లో థర్డ్ పార్టీ ఆడిట్, ఫొరెన్సిక్ ఆడిట్ నివేదికలను కూడా ఉండవల్లి జతపరిచారు. ఆ నివేదికను ఉండవల్లి అసలు చదివారా.? శరత్ అసోషియేట్స్ థర్డ్ పార్టీ ఆడిట్‌ను.. పిటిషన్‌లో జతపరిచారు. ఈ నివేదికలో ఏముందో కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ చదవలేదు. ఆ నివేదిక చదవకుండా తాడేపల్లి ప్యాలెస్ పంపిందని పిటిషన్ లో సంతకాలు చేశారు. మీ పిటిషన్ లో జత చేసిన శరత్ అసోషియేట్స్ రిపోర్టును ఉండవల్లి చదవలేదు..ఉండవల్లి మాట్లాడిన మాటలతోనే ఇది స్పష్టమైంది. మీరు రిపోర్టును చదివే ఉంటే..శరత అసోషియేట్స్ స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు పరిశీలించారు, దానిలో కొన్ని పరికరాలు మాయమయ్యాయని మీరు మాట్లాడేవారు కాదు. ఎందుకంటే శరత్ అసోషియేట్స్ ఫొరెన్సిక్ నివేదికలోని పేజీ నంబర్ 12లో స్పష్టంగా..మేము స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లను నేరుగా తనిఖీలు చేయలేదు, పరిశీలించలేదని పేర్కొన్నారు. దీనికి కారణం తనిఖీ చేయొద్దని చెప్పారని శరత్ అసోషియేట్స్ ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్టులో రాశారు. ఇవేమీ చదవకుండా హైకోర్టులో పిటిషన్ వేస్తారా ఉండవల్లి.? నేను పెద్ద మేధావిని, నాకుంటే పెద్ద మేధావి ప్రపంచంలో లేడని మీకు మీరే సర్టిఫికేట్ ఇచ్చుకుంటారా.? ఉండవల్లి చెప్పే అసత్యాలను ప్రజలు గమనించాలి. అసత్యాలు మాట్లాడే మీరు ఇతరులకు పాఠాలు చెప్పడమేంటి ఉండవల్లి.? మీరు ఏం పిటిషన్ వేశారో ఒకసారి చదువుకోండి." ఉండవల్లి అరుణ్ కుమార్ తాడేపల్లి కొంప ప్రకారమే పని చేస్తున్నారని చెప్పడానికి ఈ ఆధారం సరిపోదా? సీమెన్స్ వారికి స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు గురించి తెలియదని, వారికి తెలియకుండానే నడిపించారని ఉండవల్లి మాట్లాడుతున్నారు. సీమెన్స్ కంపెనీకి చెందిన ఆనాటి ఎండీ సునీల్ మాథుర్ చంద్రబాబును స్వయంగా సచివాలయంలో కలిసి మాట్లాడింది మీకు తెలియదా? అగ్రిమెంట్ పై సతీష్ సావంత్ స్వయంగా సంతకాలు చేసిన విషయం మీకు తెలియదా? సంతోష్ సావంత్ అనే డైరెక్టర్ అగ్రిమెంట్ పై సంతకాలు చేశారని ఉండవల్లి వేసిన పిటిషన్‌లో కూడా ఉన్నాయి. సీమెన్స్ ఎండీ ఏషియా పశ్విక్ డిజైన్ టెక్ కు పంపిన మెయిల్స్ ను బయటపెట్టి మేము పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి వాస్తవాలతో కూడిన పుస్తకాలు కూడా ప్రచురించాం అవి కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ చూసుకోవాలి. వాస్తవాలు చూడకుండా మీడియా ముందుకు వచ్చి బురద జల్లితే ప్రజలు విశ్వసించరు. రూపాయి కూడా అవినీతి జరగని స్కిల్ డెవలెప్మెంట్‌లో సీబీఐ విచారణ కావాలని ఉండవల్లి అడుగుతున్నారు.

అదే పని రాష్ట్రంలోని లిక్కర్ విషయంలో ఎందుకు చేయడం లేదని అడిగితే నా దగ్గర సమాచారం లేదు, సమాచారం లేకుండా పిటిషన్ ఎలా వేస్తామని ఉండవల్లి చెప్తున్నారు. మరి ఏమీ సమాచారం లేకుండా గతంలో క్వార్టర్ రూ.8లు ఖర్చు అవుతోంది, పొరుగు రాష్ట్రాల్లో అంత రేటు ఉంటే మన రాష్ట్రంలో ఇంత రేటు ఉంది, ఎప్పుడూ లేని బూమ్ బూమ్ బీర్లు అమ్ముతున్నారు, వీళ్ల అంతు తేలుస్తా అని రెండేళ్లక్రితం ఎందుకు మాట్లాడారు? లిక్కర్ పై ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగా నాకు సమాచారం మొత్తం వచ్చేస్తోందని మీడియా ముందు ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారా లేదా? ఆర్టీఐ ద్వారా అడిగిన ప్రశ్నలు ఏమయ్యాయి? సమాధానాలు రాలేదా..లేకు వచ్చినా బయటపెట్టకుండా భద్రపరిచారా? జవాబు వచ్చినా రానట్లు నటిస్తున్నారా? తలపు చెక్కతో ప్రతిపక్షాలవైపు కొట్టినట్లు...తమలపాకుతో మరోవైపు జగన్‌ను కొట్టినట్లుగా ఉండవల్లి ప్రవర్తిస్తున్నారు. రామోజీరావు మార్గదర్శి కేసులో అఫిడవిట్ వేసి జగన్ తనకు గొప్పమేలు చేశారని చెప్తున్నారు..దీనిలో మీకు క్విడ్ ప్రోకో ఉందా ఉండవల్లీ.? సీబీఐ గురించి ఎంతో గొప్పగా చెప్తున్న ఉండవల్లి...జగన్ పై సీబీఐ 11 ఛార్జ్ షీట్లు దాఖలు చేసి పదేళ్లు అవుతోంది..మరి సీబీఐ ఇప్పటిదాకా ఏం చేస్తోంది.? పదేళ్లుగా బెయిల్ పై తిరిగే జగన్ పై మీకు పిటిషన్ వేయాలని అనిపించలేదా? వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి కర్నూలు వెళ్లి 3 రోజులు చేతులు కట్టుకుని సీబీఐ కూర్చుంది. అవినాష్ రెడ్డి ఆసుపత్రిలో దాక్కుంటే గడపదాటే ప్రయత్నం కూడా చేయని సీబీఐకి మీరు సర్టిఫికేట్ ఇస్తారా? నీ దోస్త్ జగన్‌కు సీబీఐ అంటే వెంట్రుకతో సమానం. రెండేళ్ల క్రితం ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏం తేల్చారు? మనీ ట్రాన్సాక్షన్ కు సంబంధించి ఎటువంటి ఆధారాలూ లేవని రిమాండ్ రిపోర్టులోనే ఉంది..ఇది మీకు తెలియదా ఉండవల్లి? టెరాసాఫ్ట్ కంపెనీకి ఫైబర్ నెట్ తో సంబంధం ఉన్న కంపెనీ..ఏ కంపెనీలో ఏ ప్రాజెక్టులో ఉందో కూడా కనీస సమాచారం లేదు. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టుకు..టెరాసాఫ్ట్ కు అసలు సంబంధమే లేదు..కానీ దానిపైనా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. సీమెన్స్ డైరెక్టర్ ఈడీకి ఇచ్చిన వాంగ్మూలంలో తమ సంబంధంతోనే ప్రాజెక్టును ఏర్పాటు చేశామని చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్ కు లాభం చేకూర్చేందుకు ఉండవల్లి మారడం ఏమాత్రం సమంజసం కాదు. ఉండవల్లికి ఉన్న క్రెడిబిలిటీని ఆయనే పోగొట్టుకుంటున్నారు. మా పార్టీ నేతలు స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లను పరిశీలించారు..వస్తామంటే మీకు కూడా చూపిస్తాం. ఇడుపులపాయ ఐఐఐటీకి వచ్చినా స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు చూపిస్తాం..రాజమండ్రి పరిధిలో ఎన్ని కాలేజీల్లో ఉన్నాయో కూడా చూపిస్తాం. రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అనేక అవినీతి కుంభకోణాలు జరిగితే దానిపై మాట్లాడకుండా స్కిల్ డెవల్మెంట్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. లిక్కర్ పై మీరు సేకరించిన సమాచారం ఏమైంది..ఎందుకు పిటిషన్ వేయలేదు? రాష్ట్రంలో జరిగే లిక్కర్ కుంభకోణంపై సీబీఐ విచారణ కోరుతూ కోర్టులో పిటిషన్ వేస్తాం. వ్యక్తిగత లాభాల కోసం మీరు నోరుమూసుకుని కూర్చున్నా హైకోర్టులో పిటిషన్ వేస్తాం. పైసా అవినీతి జరగని ప్రాజెక్టులో చంద్రబాబును అకారణంగా జైల్లో నిర్బంధించి నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఉండవల్లి లాంటి వ్యక్తల మాటలు ప్రజలు నమ్మొద్దు. రాష్ట్రంలోని ఇసుకను కూడా జార్జిరెడ్డి కొడుకు అనిల్ రెడ్డికి జగన్ రెడ్డి కట్టబెడుతున్నారు. రాజమండ్రి చుట్టుపక్కల ఉన్న ఇసుక ర్యాంపుల గురించి ఉండవల్లి మాట్లాడరా? స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు కేసులో ఈడీ ఎక్కడైనా చంద్రబాబు ముద్దాయి అని చెప్పిందా? జీఎస్టీ అధికారులు ఏమైనా చెప్పారా. పన్ను ఎగవేతకు పాల్పడితే దాన్ని వసూలు చేసుకోవడానికి సోదాలు జరిపారు. ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వం డప్పులు దోచుకుందని,గానీ చంద్రబాబుకు సంబంధం ఉందని గానీ చెప్పలేదు. ఒక కంపెనీ పన్ను చెల్లించకపోతే మాకేం సంబంధం? పోలవరం పనుల్లో మెగా ఇంజనీరింగ్ వాళ్లు పన్ను కట్టకపోతే ప్రభుత్వానికి సంబంధమా?

ఉండవల్లి నిజాయితీగా మాట్లాడినప్పుడే తటస్థ శిఖామణిగా పిలుచుకోవాలి. చంద్రబాబుపై చూపించడానికి ఆధారాలు లేక 17ఏ వర్తించదని చెప్తున్నారు. గవర్నర్ అనుమతి లేకుండా అక్రమంగా అరెస్టు చేశారు. గవర్నర్ మాజీ సుప్రీం జడ్జి..చేతనైతే ఆయనకు ఆధారాలు చూపించండి. జగన్ చేసిన తప్పులపైన మా దగ్గర సవాలక్ష ఆధారాలు ఉన్నాయి. 17ఏ అమల్లో ఉన్నా ఆధారాలతో గవర్నర్ కు చూపించి, గవర్నర్ అనుమతితో జగన్ పై చర్యలు తీసుకుంటాం. ఆధారాలు లేకుంటే చంద్రబాబుకు ఊరట వస్తుంది..కానీ జగన్ కు రాదు. ఎదుటివాళ్లకు సెక్షన్లు తెలియనట్లుగా ఉండవల్లి మాట్లాడుతున్నారు. జగన్ కేసులకు.. చంద్రబాబుపై పెట్టిన కేసుకు సంబంధం ఉందా? జగన్ కంపెనీల్లోకి డబ్బులు వచ్చిన విధంగా చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ కంపెనీ, వారి కుటుంబ సభ్యుల అకౌంట్లోకి డబ్బులు వచ్చాయా? జగతి పబ్లికేషన్ లోకి, ఇందిరా టెలివిజన్ లోకి, కేరమల్ ఏషియాలోకి, సండూర్ పవర్ ప్రాజెక్టులోకి డబ్బులు వచ్చాయి...దీన్ని అంటారు అవినీతి అని. జగన్ అవినీతి ఏంటో ప్రజలకు తెలీదా.. తండ్రిని అడ్డంపెట్టుకుని ఎంత సంపాదించారో, ఈ నాలుగున్నరేళ్లలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఎంత తిన్నారో ప్రజలకు తెలుసు. జగన్ సీబీఐ కేసుల గురించి ఉండవల్లి అరుణ్ కుమార్ కు తెలియకపోతే నేనే వచ్చి పాఠాలు చెప్తా. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.

చంద్రబాబును అరెస్టు చేశాక భువనేశ్వరి రాజమండ్రిలో ఉండటం నేరమా..ఆమెను పరామర్శించడం నేరమా? ఓదార్పు యాత్రతో జగన్ యేడాదిపాటు రాష్ట్రంలో తిరిగాడు..అది నేరంకాదా? సోనియా గాంధీ తనను అడ్డుకున్నారని ఆరోజు చెప్పావు..మరి ఆ బుద్ధి ఈ రోజు ఏమైంది? పరామర్శ కోసమే పార్టీ పెట్టానని అన్నావు..మరి భువనేశ్వరిని పరామర్శించడానికి ప్రజలు వస్తుంటే అడ్డుకుంటావా..? అందుకే నిన్ను సైకో అనేది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు దాటుకుని వస్తారు. భువనేశ్వరిని కలవకూడదని ఏ చట్టం ప్రకారం నోటీసులిస్తారు? రాజారెడ్డి రాజ్యాంగం ఇంతే అంటే ప్రజలు బంగాఖాతంలో కలిపేస్తారు. నిన్ను నువ్వే కాపాడుకోలేవు..అందుకే పిచ్చి పీక్స్ వెళ్తోంది. లండన్ వెళ్లింది పిచ్చి పీక్స్ కు వెళ్లినందుకే. నీకు చేతనైతే ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడు. మాతో పాటు మీరు కూడా ప్రజల్లోకి వెళ్లండి..నాలుగున్నరేళ్లలో కష్టంలో ఉన్న ఒక్కరింటికైనా వెళ్లావా? ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నాడు. రిషికొండలో రూ.25 లక్షలు విలువ చేసే కమోడ్ ఏర్పాటు చేసుకున్నారు..ఆ డబ్బులతో మధ్యతరగతి వాళ్లకు ఒక ఇళ్లు నిర్మించుకోవచ్చు. విచ్చలవిడిగా కోట్లు తగలేసి ప్యాలెస్ కట్టుకున్నాడు. విశాఖలో ఇప్పటికే సగం భూములు మింగేశాడు.. ఇప్పుడు కొండపైకి ఎక్కి ఎక్కడ భూములున్నాయో చూస్తాడు. ఈయన దోచుకున్న సొమ్ము తరలించాలంటే ట్రక్కులు, విమానాల సరిపోవు..అందుకే ఓడలైతే సరిపోయి.. కంటెయినర్లలో సొమ్మును విదేశాలకు తరలిస్తాడు. ఓడిపోయాక ఏ దీవిలోనో కూర్చుని రాజధాని ప్రకటించు కుంటారు. ఓటమిని కూడా జీర్ణించుకునే స్థితిలో జగన్ లేరు. నాలుగున్నరేళ్లలో విశాఖకు ఒనగూర్చింది ఏంటి.? మేము తెచ్చిన కంపెనీలకు రిబ్బన్ కంటింగ్ చేసుకున్నాడు తప్పితే ఏం చేశాడు.? విమానాశ్రయం చుట్టూ ఉన్న భూములు, సింహాచలం చుట్టూ ఉన్న భూములు, అసైన్డ్ భూములన్నీ దోచుకున్నాడు. ఉన్న కంపెనీలు తరిమేశాడు. లులూ మాల్ ను హైదరాబాద్ లో చూస్తే తలదించుకునే పరిస్థితి..దాన్ని విశాఖ నుండి తరిమేశారు. వారు జీవితంలో ఇక ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని చెప్పారు. జగన్ విశాఖ రావొద్దని అక్కడి ప్రజలు దండం పెట్టుకుంటున్నారు. ఏదో విధంగా జగన్ ను అడ్డుకోండని దేవుళ్లని వేడుకుంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఏం పోరాడారు? పోస్కో వాళ్లను ఇంటికి పిలిచి ఒప్పందం కుదుర్చుకున్నారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడాలంటే దాని కింద ఉన్న 7 వేల ఎకరాలు అమ్మాలంట..రియలెస్టేట్ బ్రోకర్ లా జగన్ మాట్లాడుతున్నాడు. జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు తీర్పు ఇచ్చారు..వైసీపీ పరిస్థితి ఏంటో ఈ రిజల్ట్ తోనే తేలిపోయింది" అని పట్టాభిరామ్ విమర్శించారు.

# అన్నపూర్ణాదేవిని దర్శించుకున్న పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో పీతలవాని పాలెంలో గల దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో గల తల్లిని పీతల గోవింద్ దంపతులు దర్శించుకున్నారు.

# పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకం కేసులు అదాలత్-2023

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పుకోస్తా రైల్వేలోని వాల్తేరు డివిజన్ పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామక కేసుల కోసం సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ కార్యాలయం, డిఆర్ఎం కార్యాలయం, దొండపర్తి, విశాఖపట్నంలో 08.11.2023 (బుధవారం) 11.00 గంటల నుండి 14.00 గంటల మధ్య అదాలత్ నిర్వహించబోతోంది.

పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసుల కోసం అదాలత్ డిసెంబర్-2023 రెండవ వారంలో నిర్వహించబడుతుంది.

అందువల్ల వాల్తేరు డివిజన్‌లోని మృతుల కుటుంబాలు తమ పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామక కేసుల గురించి ఫిర్యాదులను కలిగి ఉన్నవారి దరఖాస్తులను క్రింద ఇవ్వబడిన ఫార్మాట్‌లో ఎ-4 సైజు తెల్ల కాగితంపై ఒక కవరులో మరియు కవరు పైభాగంలో "కారుణ్య అదాలత్-2023/ ఈకో రైల్వే వాల్తేరు". సంబంధిత డాక్యుమెంట్‌లతో 31.10.2023న లేదా అంతకు ముందు డివిజనల్ రైల్వే మేనేజర్, 1వ అంతస్తు, డిఆర్ఎం ఆఫీస్ కాంప్లెక్స్, దొండపర్తి, విశాఖపట్నం అనే చిరునామాకు లేఖ పంపాలి.

**అప్లికేషన్ ఫార్మాట్**

పదవీ విరమణ చేసిన/మరణించిన రైల్వే ఉద్యోగి పేరు, మాజీ ఉద్యోగితో సంబంధం, అభ్యర్థి విద్యార్హత, అభ్యర్థి పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఉద్యోగం కోసం మొదట దరఖాస్తు చేసుకున్న తేదీ (కాపీని జతచేయాలి), మాజీ ఉద్యోగి యొక్క వివరాలు (పేరు/హోదా/స్టేషన్/గడువు ముగిసే తేదీ మొదలైనవి), ఫిర్యాదు వివరాలు, దరఖాస్తు దారు పాస్‌పోర్ట్ సైజు ఫోటో, పూర్తి చిరునామా మరియు ఫోన్ నంబర్‌ను సంప్రదించండి.

లేఖను పంపేటప్పుడు దరఖాస్తుదారు కింది పత్రాల కాపీలను జతపరచాలి మరియు అదాలత్‌కు హాజరవు తున్నప్పుడు వాటిని ఒరిజినల్‌లో కూడా తీసుకురావాలి:

1. మరణం/మెడికల్ అన్‌ఫిట్/డిక్యాటరైజేషన్ సర్టిఫికేట్ 2. మిస్సింగ్ కేసుల విషయంలో ఎఫ్ఐఆర్ 3. చట్టపరమైన వారసుడు సర్టిఫికేట్ 4. కుటుంబ కూర్పు వివరంగా 5. ఉపాధి సహాయం కోరుతూ దరఖాస్తు 6. అభ్యర్థి యొక్క అర్హత మరియు పుట్టిన తేదీకి సంబంధించిన సర్టిఫికెట్లు 7. దత్తత విషయంలో దత్తత యొక్క చెల్లుబాటు అయ్యే దస్తావేజు 8.చిన్నవారికి అనుకూలంగా దరఖాస్తు సమర్పించి నట్లయితే పెద్దల నుండి ఎటువంటి అభ్యంతరం లేదు 9. సెటిల్మెంట్ పేపర్లు అందుబాటులో ఉన్నాయి 10. అభ్యర్థి యొక్క ధృవీకరించబడిన ఫోటోలు (మూడు కాపీలు).

డివిజన్ స్థాయిలో మాత్రమే పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల కేసులకు సంబంధించిన విషయాలు అదాలత్ సమయంలో పరిష్కరించబడతాయని గమనించాలి. హెడ్ క్వార్టర్స్ మరియు డివిజనల్ స్థాయిలో ఇదివరకే నిర్ణయించిన కేసులు పరిగణించబడవు. డిసెంబర్-2023 నెలలో పెన్షన్ అదాలత్ విడిగా నిర్వహించబడుతుంది.

# తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు బాధితులకు లక్ష రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి ఆర్థిక సాయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం పరవాడ వద్ద రూ.450 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన యూజియా స్టెరిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ అనంతరం తిరుగు ప్రయాణంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి వైద్యచికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కావాలని విన్నవించుకున్నారు. కశింకోట మండలం, విసన్నపేట గ్రామ పంచాయతీకి చెందిన యన్. లోకేష్ (13), యన్. గుణసాగర్ (11) ఇద్దరు పిల్లలు తలసేమియాతో బాధపడుతున్నారు, 15 రోజులకు ఒక సారి హైదరాబాద్ లేదా విశాఖపట్నంలో రక్త మార్పిడి చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ని కలసి తమ సమస్యను విన్నవించగా ముఖ్యమంత్రి బాధితుల సమస్యలను ఓపికగా విని వారితో కాసేపు మాట్లాడి వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేస్తూ, మేమున్నామని ధైర్యం నింపారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ప్రస్తుత ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి ని ఆదేశించారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఇద్దరు పిల్లలకు రెండు లక్ష రూపాయలు చెక్ అంద చేశారు.

ఆర్థిక సహాయం అందుకున్న వారు ఆర్థిక సహాయం అందుకున్న బాధితుల తల్లి, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.

# సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన పరవాడ వైకాపా నాయకులు





**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ. లో యూజియా స్టైలిష్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ప్రారం భోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు నేతృత్వంలో పరవాడ వైకాపా నాయకులు రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పిటిసి పిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజా శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి, దుస్సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకై అహర్నిశలు కృషి చేస్తామని వీరందరూ సీఎం కి హామీ ఇచ్చారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని నక్కపల్లి గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు కల్పన అభివృద్ధి డైరెక్టర్ వీసం రామకృష్ణ పర్యవేక్షించారు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలోని వివిధ సేవలను అధికారుల తీరు తెన్నులను పరిశీలించారు గ్రామీణులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు ప్రతి ఇంటిలోనూ వైద్యం అందాలని గ్రామీణులకు ఎంతో అవసరమైనందున మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యంనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయ్యారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం వైస్ ఎంపీపీ వీసం నారాయణరావు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి మండల అధికారులకు నాయకులకు వైద్య సిబ్బంది బిపి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు మండల పరిషత్ పరిపాలన అధికారి సీతారామరాజు ఎంపీడీవో శ్రీనివాసరావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సారధులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభలో అపశృతి

## డీజే శబ్ద తీవ్రతకు గుండెపోటుతో రైతు మృతి

నల్గొండ: యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ లో అపశృతి చోటుచేసు కుంది. భువనగిరి నియోజ కవర్గం భూదాన్ పోచంప ల్లి మండలం జూలూరు గ్రా మానికి చెందిన రైతు మెట్టు సత్తయ్య (55) డీజే శబ్ద తీవ్రతకు గుండెపోటుతో మృతి చెందాడు. బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి సత్త య్య బహిరంగసభకు హాజర య్యారు. ఈ సంద ర్భంగా సభా ప్రాంగణం అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. అదే సమయంలో కళాకారులు ఆటపాటలు, డీజే శబ్ద తీవ్రతకు మెట్టు సత్తయ్య ఆక సికంగా కుప్పకూలి పడిపో యారు. పక్క నే ఉన్న వా రు గమనించి బాధితున్ని ఆసుపత్రి కి తర లించారు. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలోనే గుండె పోటు తో మృతి చెందినట్లు నిర్ధారించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విధేయుల గుండెల్లో వలసవాదులకు టిక్కెట్లు ఇవ్వటం పై రాజుకుంటున్న మంటలు

**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** తెలంగాణలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి మారిన వారికి వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయించడం అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాలో సీనియర్లు, విధేయుల గుండెల్లో గుబులు పుట్టించింది.

గద్వాల్ నుంచి టికెట్ నిరాకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కార్యదర్శి అజయ్‌కుమార్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన మాజీ మంత్రి ఎన్. జనార్దన్‌రెడ్డి రాష్ట్ర నాయకత్వంపై విరుచుకు పడగా, చింతపల్లి జగదీశ్వర్‌రావు, కొల్లాపూర్ నుంచి టికెట్ నిరాకరించిన ఆయన రెబల్‌గా బరిలోకి దిగుతారని ధీమా వ్యక్తం చేశారు.

అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాలుగు నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి ఫిరాయించి ఇటీవల పార్టీలో చేరిన నేతలను రంగంలోకి దించింది.

కొల్లాపూర్ నియోజకవర్గంలో అధికార భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి రాజీనామా చేసి ఇటీవల పార్టీలో చేరిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును కాంగ్రెస్ తరపున పోటీకి దింపింది.

దీంతో నియోజకవర్గ ఇంచార్జి చింతపల్లి జగదీశ్వర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతుదారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా లేక వేరే పార్టీ టికెట్‌పై పోటీ చేస్తారా అన్నది ఇంకా స్పష్టం కాలేదు.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన జనార్ధన్‌రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు ఎ. రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తున్న వారిని విస్మరిస్తూ టర్న్‌కోట్‌లు ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

తన అనుచరులను సంప్రదించిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తానని మాజీ మంత్రి చెప్పారు. కృష్ణారావును ఓడించేందుకు జాగీశ్వర్ రెడ్డికి మద్దతు కూడా ప్రకటించారు.

జనార్ధన్ రెడ్డి కృష్ణారావు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను అవకాశవాదులని మండిపడ్డారు. "కర్ణాటక ఎన్నికల్లో పార్టీ ఓడిపోతే వారు కాంగ్రెస్ పార్టీలో చేరారా అని నేను వారిని అడగాలనుకుంటున్నాను," అని ఆయన అన్నారు.

నాగర్ కర్నూల్ నుంచి కె. రాజేష్ రెడ్డిని పార్టీ బరిలోకి దింపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి, కృష్ణారావుతో కలిసి ఆగస్టులో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కేంద్ర నాయకత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని నాగర్‌కర్నూల్ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన జనార్ధన్ రెడ్డి ఆరోపించారు.

2018 ఎన్నికలకు ముందు నాగం జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ని వీడి కాంగ్రెస్‌లో చేరారు. నాగర్‌కర్నూల్ నుంచి వరుసగా ఐదుసార్లు ఎన్నికైన ఆయన 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.

గద్వాల్ నుంచి టికెట్ నిరాకరించడంతో టీపీసీసీ కార్యదర్శి కె. అజయ్ కుమార్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. జులైలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన గద్వాల్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్యను పార్టీ పోటీకి దింపింది.

పార్టీ టిక్కెట్లు అమ్ముకున్నారని రేవంత్ రెడ్డిపై అజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి గద్వాల టిక్కెట్టును రూ.10 కోట్లకు, 5 ఎకరాలకు అమ్ముకున్నారని ఆరోపిస్తూ ఆయన తన మద్దతుదారులతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిరసనకు దిగారు. ఆయన చర్యను తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ క్రమశిక్షణ సంఘం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ కసిరెడ్డి నారాయణరెడ్డిని పోటీకి దింపింది. ఈ నెల ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్‌ను కొనసాగించాలనే తన డిమాండ్‌ను బిఆర్ఎస్ నాయకత్వం పట్టించుకోకపోవడంతో ఆయన విధేయతలను మార్చుకున్నారు.

కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి టికెట్ ఆశించారు. అయితే ఎవరికి టికెట్ వచ్చినా పార్టీ గెలుపు కోసం కలిసి పనిచేస్తామని వంశీ చంద్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. వంశీ చంద్ 2014లో ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై ఎన్నికయ్యారు. అయితే, 2018లో సీటును నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారు.

# గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శతకం పట్టులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ అమ్మవారికి ప్రతి రోజు అలంకరణ ఉదయగిరి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అవతా రాలు అలంకరణ చేశారు. అమ్మవారు భక్తుల కు శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగారపు వెంకటరమణ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రి అన్ని రోజులు భవాని మాల ధారణ భక్తులకు మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. అమ్మవారి రథోత్సవం పట్టణ పుర వీధుల గుండా తిరుగుతూ భక్తుల పూజలు అందుకుంటుంది,ఈ కార్యక్రమంలో. ఆలయం వ్యవస్థాపకులు పి.వి.రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విధేయుల గుండెల్లో వలసవాదులకు టిక్కెట్లు ఇవ్వటంపై రాజుకుంటున్న మంటలు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు.

గురజాల నియోజకవర్గంలో పోలింగ్ బూత్ ల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ నియోజక వర్గంలో ఫ్యాక్షన్ ప్రభావం అధికమని, ఇప్పటికే ఆ ప్రాంతంలో ఫ్యాక్షన్ ప్రభావంతో ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయ్యాయని, అలాంటి నియోజకవర్గంలో ఇష్టానుసారం పోలింగ్ బూత్ లు మారిస్తే, ఎన్నికల వేళ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు తెలిపారు.

టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డితో కలిసి మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ని కలిసిన అనంతరం అశోక్ బాబు అక్కడే మీడియాతో మాట్లాడారు.

"2021 అక్టోబర్‌లో గురజాల శాసన సభ్యులు కాసు మహేశ్‌రెడ్డి తన నియోజక వర్గంలోని మూడు పోలింగ్ బూత్‌లు మార్చాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. సదరు లేఖను కలెక్టర్ ఆర్డీవోకు పంపితే, ఆర్డీవో ఇతర అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించి, స్థానికంగా అన్నిపార్టీలతో సంప్రదించాకే నిర్ణయం తీసుకోవాలి. కానీ అవేవీ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులు, పోలింగ్ బూత్‌లు మార్చేశారు. గ్రామాల్లో ఏ పోలింగ్ బూత్ ఎక్కడుంటే, ఎలాంటి ఇబ్బంది ఉండదో అక్కడే ఉంచాలి. సాధారణంగా ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజల మధ్య పట్టింపులు, పంతాలు ఎక్కువగా ఉంటాయి. ఒక వీధిలోని వారు మరో వీధిలోకి వెళ్లే పరిస్థితే ఉండదు. అలాంటి నియోజక వర్గమైన గురజాల నియోజక వర్గంలోని గ్రామాల్లో పోలింగ్ బూత్ లు మార్చేశారు. అధికారులు చేసిన దానిపై స్థానిక టీడీపీ నాయకత్వం కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లాం.

అలానే 2023 సెప్టెంబర్లో (గతనెలలో) గురజాల నియోజక వర్గంలోని దాచేపల్లి టౌన్‌తో పాటు, మరో రెండు చోట్ల పోలింగ్ బూత్‌లు మార్చారు. ఒక్కోచోట ఒక్కో కారణం చెప్పి బూత్‌లు మార్చారు. ఈ విషయం కూడా ప్రధానాధికారికి తెలియచేశాం. బూత్‌ల మార్పు అనేది ఇదివరకే జరిగిపోయింది. దాన్ని ఇప్పుడు సరిచేయడం కుదరదని సదరు అధికారి తెలియచేశారు. మరలా కొత్త ఓటర్ జాబితా వచ్చాక మీరు చెప్పిన అభ్యంతరాలపై పునరాలో చిస్తామని, అప్పుడు కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించి మీరు లేవనెత్తిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి చెప్పారు.

గురజాల నియోజకవర్గంలో 6 గ్రామాల్లోని 18 పోలింగ్ బూత్‌లను ఇష్టానుసారం మార్చేశారు. పిన్నెల్లిలో ఒకేచోట 9 బూత్‌లు ఏర్పాటు చేశారు. అది ఎలా సాధ్యమో ఎన్నికల అధికారులు సమాధానం చెప్పడం లేదు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు నిబంధనలు ఏపీ క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకావడం లేదు. ఈ నెల 27, 28 తేదీల నాటికి ఓటర్ల జాబితా వస్తుంది కాబట్టి అప్పుడు కొత్త జాబితా ప్రకారం మా అభ్యంతరాలను మరలా ఎన్నికల కమిషన్ ముందు పెడతాం.

గురజాల ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి బూత్ లు ఎక్కడ పెట్టినా, ఎన్నికలు ఆయన అనుకున్నట్టు జరగవు. ఈ విషయంపై అవసరమైతే కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా సంప్రదిస్తాం. పోలింగ్ బూత్ లు ఇష్టానుసారం మార్చేసి, తమకు అనుకూలంగా ఓటింగ్ సరళిని మార్చుకుందామని అధికారపార్టీ ఆలోచిస్తే చూస్తూ ఊరుకోం." అని అశోక్ బాబు స్పష్టం చేశారు.

## దుర్గా నవరాత్రుల అమ్మవారి ప్రత్యేక కుంకుమ పూజలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు రాములమ్మ థియేటర్ పక్కన గొరే సదానంద ఆధ్వర్యంలో భారీ ఎత్తున దుర్గా నవరాత్రుల మహోత్సవాలు సందర్భముగా 3వ రోజు కనకదుర్గ అమ్మవారికి ఘనంగా ప్రత్యేక కుంకుమ పూజలు జరిపించారు ఈ కార్యక్రమంలో ముఖ్య దంపతులుగా గొరే చంద్రమౌళి, సత్యవతి దంపతులు మరియు 1వ వార్డు మహిళలు ఇతర భక్తులు మరియు వీరితోపాటు భోగాపురపు గోవింద్, భోగాపురపు రామకృష్ణ, రాములమ్మ థియేటర్ యాజమాన్యం, చోడి వినోద్ కుమార్, గొరే కృష్ణ, వెంపాడ శ్రీనివాసరావు, భవానీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక ఆలయంలో హోమాలు కుంకుమార్చనలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులు ఉత్సవాలులో భాగంగా మంగళవారం బాలాలయంలో. మన్యు పాశుపతాభిషేకం, మన్యు హోమాన్ని కొండూరు రవీంద్ర ఇంద్ర దంపతులు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. దసరా నవరాత్రులు ఉచిత అన్నదాన విరాళాలు దాతలు గ్రంధి గణేష్ లక్ష్మి, ఇల్లపు మరిడయ్య అప్ప నరసమ్మ, డి. నాగ మహేంద్ర ఇంద్రజ, అల్లూరి లజపతిరాయ్ నాగజ్యోతి దంపతులు సహకారంతో ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, శ్రీమతి కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమంద్ర శ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం పురవీధుల గుండా సాగుతున్న కనకదుర్గ రథయాత్ర



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దశమి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి రథయాత్ర సోమవారం నుండి ఘనంగా ప్రారంభమైంది. పురవీధుల్లో భక్తులు ఏర్పాటు చేసిన దుర్గాదేవి పెండాల వద్ద 9 రోజులు ఒక్కో ప్రాంతంలో అమ్మవారి రథాన్ని భక్తుల కోసం నిలుపుదల చేస్తారు. నవరాత్రి మహోత్సవాలు ముగింపు రోజున అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుండి భారీ నవదుర్గలతో ఉత్సవం ప్రారంభమై పురవీధుల గుండా సాగుతోంది. ఈ ఊరేగింపులో భారీ నేలవేశాలు, ఇతర రాష్ట్రాల నుండి పేరుందిన సాంస్కృతి కార్యక్రమాలు చోటు చేసుకుంటాయని ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాంద్రెగుల నాయుడు తెలిపారు.

## పట్టుబడిన వాహనాల వేలం నేడు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన మోటారు బైకులను ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించ బడునని ఇన్స్పెక్టర్ డి.సి.హెచ్.జోగమ్మ మంగళవారం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వాహనాలు పరిశీలించుకుని 3000 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చన్నారు. వేలం పాడుకున్న వ్యక్తులు వెంటనే మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మూడవ దినమున అన్నపూర్ణ దేవి అవతారంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి నవరాత్రులు సందర్భంగా గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల ఈతపేట నందు స్వాతి లేఅవుట్‌లో వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యం భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

దేవి నవరాత్రుల సందర్భంగా మాలధారణ చేసి నిత్యం అమ్మవారి సన్నిధిలో గడిపటంతో పాటు మూడవ దినమున అన్నపూర్ణ దేవి అవతారంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో ఇల్లాపు వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గొట్టిపల్లి పంచాయతీ ఈతపేట నందు భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం చేపట్టి భవానీలు అంతా భక్తి శ్రద్ధలతో వేద పండితులు మంత్రోచ్చారణ మద్య పూజలో పాల్గొని దేవీ ఆశీర్వాదాలు పొందుకొని అన్నదానంలో పాల్గోవడం జరిగింది.

గొట్టిపల్లితో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు నుంచి సుమారు 2000 మంది భక్తులు అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని దేవీ ప్రసాదం స్వీకరించారు.

ఈ అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో ఇల్లాపు వెంకట్ జగన్, గొట్టిపల్లి సర్పంచ్ గంటా జగదీశ్వర్రావు, బి.రాజేష్, బి.రవి, వై.అప్పలరాజు(మాస్), నర్సింగ్, సత్యం, ఏ.యస్.వి.యస్ లక్ష్మిపతి రావు, యాత పేట గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులపై మరో విద్యుత్ భారం మోపనున్న వైసీపీ ప్రభుత్వం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడంతో రాష్ట్రమంతా గందరగోళంలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రజలపై జగన్ ప్రభుత్వం మరింత విద్యుత్ భారాలను మోపేందుకు సిద్ధమైందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట రావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఇప్పటికే ప్రజల నుండి ట్రూ అఫ్ చార్జీలు, సర్దుబాటు, ఇంధన చార్జీల పేరట వినియోగించిన విద్యుత్తు ధర కన్నా ఎక్కువ మొత్తంలో సొమ్ము వసూలు చేస్తున్న విషయం తెలిసిందేనని, అవి చాలావన్నట్లు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు లోడ్ పేరట ఒక్కొక్క వినియోగదారుల నుంచి నాలుగు వేల చొప్పున వసూలు చేసేందుకు విద్యుత్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసినట్లుగా విశ్వసనీయంగా తెలుస్తుందని వెంకటరావు అన్నారు. వాస్తవానికి వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వినియోగదారులపై డిస్కంలు బాదుడుకు అలవాటు పడ్డాయని, జగన్ రెడ్డి చెప్పినట్లు బాదుడే బాదుడు, విద్యుత్తును అధిక ధరలకు చెల్లించి ప్రభుత్వం ఇష్టానుసారంగా కొనుగోలు చేసిన విద్యుత్ కు సంబంధించి వివిధ పేర్లతో వినియోగదారుల నుండి భారీ మొత్తం వసూలు చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలను ఈ నాలుగున్నర సంవత్సరాలలో 10 సార్లు పెంచారని వినియోదారుడు వినియోగించిన బిల్లు 500 వస్తే ఇప్పుడు అదే వినియోగదారుడికి 1000 రూపాయలు బిల్లు వస్తుందని ఇదే వినియోగదానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు ఎన్ని యూనిట్లు వినియోగిస్తే అంతే బిల్లు వచ్చేదని అదనపు చార్జీలు ఒక్క రూపాయి వసూలు చేయలేదని ప్రజలు ఇప్పుడిప్పుడే గమనిస్తున్నారని వెంకట రావు అన్నారు. ఇంతటితో ఆగకుండా అప్పులపై చెల్లిస్తున్న వడ్డీలను వినియోగ దారులపైనే వేస్తున్నాయని, తాజాగా విద్యుత్ కనెక్షన్ కు దరఖాస్తు చేసిన సమయంలో ఎంత లోడ్‌ను వాడుతామని చెప్పారో దానికి మించి వినియోగిస్తున్నారని, కాబట్టి మరో నాలుగు వేల రూపాయలు అదనపు డిపాజిట్ చేయాలని, ఏసి ఉన్న అదనపు డిపాజిట్ కట్టాలని విద్యుత్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని అన్నారు. వైసీపీ తీరు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు వచ్చే ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వైసీపీకి చుక్కలు చూపించే రోజులు దగ్గర పడ్డాయని వెంకటరావు అన్నారు.

## ఆలోచింపజేసిన 'కన్నీటి కథ', నవ్వించిన 'బావ ఎప్పుడు వచ్చితీవు' నాటికలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్థానిక గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయ కమిటీ కర్రీ రమేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉభయ రాష్ట్రాల తెలుగు నాటకోత్సవాల రెండవ రోజు ప్రదర్శనలను డైట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ క్రీడాకాళా రంగాలకు అనకాపల్లి పెట్టింది పేరనీ అన్నారు. నాటకం పది కాలాలు బ్రతికి ఉండాలనే సకల్పంతో నాటక పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని ఆయన కొనియాడారు. స్థానిక శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం ఓపెన్ ఎయిర్ థియేటర్లో నిర్వహించిన నాటకోత్సవాల్లో మొదటి ప్రదర్శన హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ , శిష్టా చంద్రశేఖర్ రచించగా,ఎస్ఎం భాష కన్నీటి కథ నాటిక ప్రదర్శించబడింది. ఈ నాటిక కేరళ రాష్ట్రంలోని పాల్గాడ్ జిల్లాల్లో జరిగిన యదార్థ సంఘటనకు రచయిత నాటికగా రూపకల్పన చేశారు. నీరు అంటే నాగరికత ఒక అస్తిత్వం ఒక జీవన విధానం అని కొందరికి గాలి నీరు నేల కొనదగిన అమ్మదగిన వస్తువుల కనిపిస్తాయి. నీతి వ్యాపారం భూమి వ్యాపారం చివరికి ప్రాణవాయువు సైతం వ్యాపారం ఆయన స్వచ్ఛందంగా ఆలోచిస్తే అవి కొన్నదగిన అమ్మ తగ్గిందా వస్తువులు కావు. వాటితో ఎన్నో జీవితానలు ముడిపడి ఉన్నాయి. ఒకానొక గ్రామంలో బహుళ జాతి కంపెనీ వారు అక్కడ బ్రతుకు చిత్తరువును చిదిమేసింది. రైతు సాగునీరు త్రాగునీరు కోల్పోయాడు. దళారీల మాటలు నమ్మి అత్యాశకు పోయి భూముల అమ్ముకొని చివరకు కిడ్నీలు సైతం అమ్ముకొని బోరు బావుల్లో నీరు రాక చెరువు ఎండిపోయి వ్యవసాయం చితికిపోయి రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృశ్యరూపంగా దర్శకుడు చూపించారు. నాటికల్లో పాత్రధారులు అందరూ వాస్తవంగా జరుగుతున్న కథల పాత్రలను మెప్పించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. రెండవ నాటిక ప్రదర్శన ఓం ప్రద క్రియేషన్స్ భీమవరం వారి హాస్య నాటిక రచన భవాని ప్రసాద్, జ్యోతిరాజ్ బి శెట్టి దర్శకత్వంలో నాటిక అద్యంతో ప్రేక్షకులను నవ్వించింది. నాటిక ఇతివృత్తులకు వెళితే పెళ్లి చేసుకుని కొత్తగా కాపురం పెట్టిన సుబ్బారావు పల్లెటూరి నుంచి వచ్చిన భార్యకు ఇంటికి వచ్చే వారితో ఎలా మెలగాలి ఎలా పిలవాలి ఎలా మర్యాదలు చేయాలి అని చెబుతూ తన అహంకారాన్ని వెళ్లి బుచ్చుతూ ఉంటాడు. చిన్నప్పుడే రామాయణ మహాభారతాల చదివిన అమ్మాయి అసలే పల్లెటూరి నుంచి వచ్చానని ఎవరితో ఎలా ముసులుకోవాలో బాగా తెలుసని భర్తకు బుద్ధి చెప్పడంతో నాటిక ముగుస్తుంది. సుబ్బారావు భార్య ఇంటికి వచ్చిన బావను అన్నయ్య అని, తన భర్త పై అధికారిని బావ అని పిలిచే సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. నాటిక మహిళాదర్శకురాలు జ్యోతి రాజు దర్శకత్వంలో రూపొందడం విశేషం. నాటిక ప్రదర్శకులకు నిర్వహణ తరుపున ప్రముఖ వ్యాపారస్తులు బుద్ధ రామకృష్ణ పారితోషకాలను అందించారు.

మునగపాక నందీశ్వర నాటక పరిషత్తుల నిర్వాహకులు సూరిశెట్టి రాము, నాటకల ఆర్గనైజర్ కేయం నాయుడు, కనకదుర్గమాలయ వ్యవస్థాపకులు పివి రమణ, మళ్ళ సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఎపిఆర్‌ఓగా నారాయణరావు సేవలు ప్రశంసనీయం



విజయనగరం: ఎపిఆర్‌ఓగా నారాయణరావు జిల్లాలో చేసిన సేవలు ప్రశంసనీయమని, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ అన్నారు. డివిజనల్ పిఆర్‌ఓగా ఉద్యోగోన్నతి పొంది, విశాఖపట్నం బదిలీ అయిన నారాయణ రావును, కలెక్టరేట్‌లోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డిఐపిఆర్‌ఓ రమేష్ మాట్లాడుతూ, నారాయణరావు జిల్లాలో చేసిన సేవలను కొనియాడారు. చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహించే నారాయణ రావు బదిలీ కావడం జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. ఒకవైపు పత్రికా ప్రకటనలు రాస్తూనే, మరోవైపు కార్యాలయ విధులను, అక్రిడేషన్ల మంజూరు ప్రక్రియను చక్కగా నిర్వర్తించారని అభినందించారు. ఉద్యోగంలో చేరిన అతి తక్కువ కాలంలోనే డివిజనల్ పిఆర్‌ఓగా ప్రమోషన్ పొందిన నారాయణరావు, మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

డిఇఇ ఎస్‌వి రమణ, డివిజనల్ పిఆర్‌ఓ ఎస్.జానకమ్మ, జెఆర్‌ఇ మల్లేశ్వర్రావు, పిఆర్‌ఓ మజ్జి వాసుదేవరావు, ఎఇ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్, టైపిస్టు వెంకటరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫొటో గ్రాఫర్ మురళి, టెక్నీషియన్ మాధవ్ తదితర సిబ్బంది మాట్లాడుతూ, నారాయణరావుతో తమకున్న అనుబంధాన్ని, చేసిన సేవలను కొనియాడారు. సత్కార గ్రహీత, డివిజనల్ పిఆర్‌ఓ నారాయణరావు మాట్లాడుతూ, జిల్లాతో, సిబ్బందితో తన అనుబంధాన్ని, అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకరణలో శ్రీ గౌరీ పరమేశ్వరి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం పొందూరు గౌరీ ప్రశాంత్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు గజలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో 108 నామాలతో సామూహిక సహస్ర నామ పూజలో మహిళలు పాల్గొన్నారు. ప్రదక్షిణ పూర్వక రథోత్సవం ఆలయ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసి నాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రిశివసూరి నారాయణ, ఏ.ఎన్.ఆర్.నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## భవానీలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక చోడవరం రోడ్డులో గల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నున్న వీర బ్రహ్మంగారి గుడి వద్ద నవదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా భవానీలకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమాన్ని అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రుల తొమ్మిది రోజులు భవానీలకు బిక్షలు ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమమని ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి.వి సత్యవతి, ఆలయ కమిటీ చైర్మన్ ఉగ్గిని శ్రీనివాసరావు, రాజనాల కుమారి, రాజనాల శ్రీకాంత్,అల్లు రమణమ్మ, పలక కాసులు, దాడి శ్రీను,డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మొనటరింగ్ సభ్యులు(డి వి ఏం సి) రేబాక మధుబాబు,అనకాపల్లి పట్టణ అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు కటారి దేవుడు, యల్లపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సురక్ష



చోడవరం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఆ దిశగా సంపూర్ణ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల చోడవరం మండలం భోగాపురం, బుచ్చయ్యపేట మండలం పెదపూడి, రావికమతం మండలం చీమలపాడు సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఆయన పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.

## శ్రీశ్రీశ్రీ అమ్మవార్ల ఘటాల ఆలయం ప్రారంభం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తాళ్లవలస పంచాయతీ పెద్దూరు గ్రామంలో గల వెంపడాపు సత్యనారాయణ ఇంటి ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవార్ల ఘటాల ఆలయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తాళ్లవలస బంగారమ్మ తల్లి భక్తులు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో ఘనంగా ఆలయాన్ని నిర్మించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దుడ్డుపాలెంలో ఎమ్మెల్యే పర్యటన

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వార్డు పర్యటనలో పాల్గొని అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా ఏ దశలో ఉన్నాయి వంటి వాటిపై స్థానిక నాయకులతో వార్డు ప్రజలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆ వార్డులో నెలకొన్న సమస్యలపై కూడా దృష్టి సారిస్తామన్నారు.

# గుప్పెడు బాదంతో ప్రొటీన్ సమస్యకు చెక్ పెట్టండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన శరీరం సక్రమంగా నడవాలంటే తీసుకునే ఆహార పదార్థాలలో ప్రొటీన్ (మాంసకృత్తులు) తప్పనిసరిగా ఉండాలి. ఒక సర్వే ప్రకారం భారతీయులలో 73 శాతం మంది సరిపడినంత ప్రొటీన్ తీసుకోవడం లేదని తేలింది. 90 శాతం మందికి దీని ఆవశ్యకతపై అవగాహన లేదు. ఆహారంలో తగినంత ప్రొటీన్ తీసుకోవాల్సిన ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు 'ఆల్మండ్ బోర్డు ఆఫ్ కాలిఫోర్నియా' ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని తాజ్ గేట్వేలో మంగళవారం 'భారతదేశం ప్రొటీన్ సమస్య - సహజ దృక్పథం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రొటీన్ ఏ విధంగా సమకూర్చుకోవాలో అనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఆరోగ్య సంరక్షణలో దీని పాత్రపై కొన్ని సూచనలు చేశారు.

భారతదేశంలో చాలా మంది సరిపడినంత ప్రొటీన్ తీసుకోవడం లేదని గుర్తించారు. ప్రతి వ్యక్తి శరీర బరువులో కిలోగ్రాముకు రోజూ సగటున 0.8 గ్రాములు తీసుకోవాలని సూచించారు. అయితే, భారతీయులు సగటున శరీర బరువులో కిలోగ్రాముకు 0.6 గ్రాములు మాత్రమే తీసుకుంటున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ ఆహారంలో ప్రొటీన్ చేర్చినట్లయితే శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. మాంసకృత్తులకు సప్లిమెంట్ గా ఉన్న వాటిని తీసుకోవడం కంత సహజసిద్ధమైన వాటిని తీసుకోవడం మంచిదన్నారు. మాంసకృత్తులు అధికంగా ఉండే వాటిలో పప్పు దినుసులు, విత్తనాలు, సిరి ధాన్యాలు, గుడ్లు, చికెన్, చేపలు ఉన్నాయన్నారు. మొక్కలు అధారిత మాంసకృత్తులు తీసుకోవాలనుకునే వారి కో సోయాబీన్స్, పప్పు దినుసులు, విత్తనాలు, బాదం పప్పు ఉన్నాయన్నారు. 30 గ్రాముల బాదం పప్పు నుంచి 6.3 గ్రాముల మాంసకృత్తులు లభిస్తాయన్నారు. బాదంలో జింక్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ ఈ, విటమిన్ బీ 2 ఉంటాయని చెప్పారు.

మాంసకృత్తులు లేకపోవడం వల్ల శాకాహారులు బరువు పెరిగిపోతారని, జీర్ణం చేసుకునే శక్తి ఉండదని ఒక అపోహ ఉందన్నారు. మాంసకృత్తులు వల్ల బరువు తగ్గుతారని, కండరాల శక్తి పుంజుకుంటుందని తెలిపారు. భారతదేశంలో చాలా కుటుంబాలు మాంసకృత్తుల ప్రాధాన్యతను గుర్తించడం లేదని మరొక సర్వేలో వెల్లడైందన్నారు. సమతుల్య ఆహారం కోసం మాంసకృత్తుల ప్రాధాన్యతను తెలుసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సెలబ్రిటీ, ఫిటెనెస్ కోచ్ సుచేతా పాల్ మాట్లాడుతూ ఒక ఫిట్నెస్ నిపుణురాలిగా డైట్ అనేది నా జీవితంలో ప్రాధాన్యత అంశమన్నారు. కండరాల పెరుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్లు కారణమని గుర్తించానన్నారు. ప్రతిరోజు అహ్లాదంగా ఉండటానికి బాదం తీసుకుంటానని చెప్పారు. ఆకలి లేకుండా చేయడానికి బాదం తోడ్పడుతుందన్నారు. స్నాక్స్‌గా వీటిని తీసుకుంటానని తెలిపారు. మంచి శరీర ఆకృతి కోసం వీటిని తింటానన్నారు. ఏ విధమైన మాంసకృత్తులు తీసుకోవాలన్న దానిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సమిష్టి కృషి వల్ల మనం మాంసకృత్తుల సమస్యను అధిగమించవచ్చని తెలిపారు.

కాలిఫోర్నియాలోని బాదంపప్పులు సహజమైన, ఆరోగ్య కరమైన, నాణ్యమైన ఆహారం. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా కాలిఫోర్నియాలోని 7,600 కంటే ఎక్కువ బాదం సాగుదారులు, ప్రాసెసర్ల తరపున మార్కెటింగ్, వ్యవసాయం, ఉత్పత్తికి సంబంధించిన అన్ని అంశాలకు దాని పరిశోధన ఆధారిత విధానం ద్వారా బాదంను ప్రోత్సహిస్తుంది, వీటిలో చాలా వరకు బహుళ తరాల కుటుంబ కార్యకలాపాలు ఉన్నాయి. 1950లో స్థాపించబడింది. కాలిఫోర్నియాలోని మోడెస్టోలో స్థాపించబడింది. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా అనేది యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ పర్యవేక్షణలో పెంపకందారు, అనుమతి చేసిన ఫెడరల్ మార్కెటింగ్ ఆర్డర్ను నిర్వహించే ఒక లాభాపేక్ష లేని సంస్థ. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా లేదా బాదంపప్పు మరింత సమాచారం కోసం, www.almonds.in ని సందర్శించండి

# వల బరువెక్కింది - చిక్కిన చేప లక్షలు తెచ్చిపెట్టింది



మీరు బజారుకెళ్తే ఒక చేపను ఎంతకి కొంటారు? చిన్న చేప అయితే యాభై రూపాయలు, అంతకంటే పెద్దది 100 కాస్త మేలురకం చేప అయితే రెండు వందలు మహా అయితే ఐదువందలు. చేప భారీ బరువుగా ఉంటే దాని విలువ కూడా అంతే ఉంటుంది అంతేగా! కానీ ఏకంగా మూడున్నర లక్షల విలువైన చేప గురించి ఎక్కడైనా విన్నారా? చూశారా? ఇప్పుడు మీకు అంతటి ఖరీదైన చేప విశేషాలు చెప్పబోతున్నాం.

అది అనకాపల్లి జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి సరిహద్దు ప్రాంతాల్లోని పాయకరావుపేట పెంటకోట గ్రామం. అక్కడ మత్స్యకారులే నివాసం ఉంటారు. వారి జీవనాధారం చేపల వేట. అలలకు ఎదురీది సాహసం చేసి మరి వేట చేస్తూ ఉంటారు. ఒక్కోసారి వారి శ్రమకు తగిన ప్రతిఫలం కూడా లభించదు. ఎప్పుడూ మాదిరిగానే చేపల మన్నియ్య అనే మత్స్యకారుడు వేటకు వెళ్లాడు. గంగమ్మకి మొక్కుకొని సముద్రంలో వల విసిరాడు. వలకు ఏదో చిక్కింది. కాస్త బరువుగా కూడా అనిపించింది. నిజంగా ఆ చిక్కింది చేపేనా? ఇంకా ఏదైనా ఉందా? అన్న సందేహం. సహచరులతో కలిసి మెల్లగా వలను పైకి లాగారు. వల చివరికి వచ్చే కొద్ది వారిలో టెన్షన్. కానీ ఆ టెన్షన్ ఎంతసేపు లేదు. ఎందుకంటే ఆ వలకు చిక్కింది చేపే! అది కూడా మామూలు చేప కాదు భారీకాయంతో ఉంది.

**గోల్డెన్ ఫిష్‌తో లక్కీ ఛాన్స్**

ఆ చేప వలతో సహా పైకి వస్తున్న కొద్దీ మత్స్యకారుల్లో పట్టలేనంత ఆనందం. ఎందుకంటే అది మామూలు చేప కాదు. గోల్డెన్ ఫిష్‌గా పిలుచుకునే కచిడి చేప. దాన్నే కిచిడీ పీస్ కూడా అంటుంటారు. మెల్లగా లాగి అతి కష్టం మీద బోటుపై ఎక్కించుకున్నారు. హుషారుగా ఒడ్డుకొచ్చేసారు. విషయం ఆ నోటా ఈ నోటా పాకింది. చేపను చూసేందుకు భారీగా జనం తరలివచ్చారు. అంతే ఆసక్తిగా ఆ చేపను సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు. దీంతో ఇక వేలం నిర్వహించక తప్పలేదు.

**3.20 లక్షలు పలికి :**

పాయకరావుపేట తీర ప్రాంతంలో మునుపెన్నడూ ఇటువంటి చేప చిక్కలేదు. 22 కిలోల ఈ చేపను వేలానికి పెట్టారు. సూరి మని అనే వ్యక్తి వచ్చి చేపను సొంతం చేసుకున్నాడు. చేప కిలో 14 1/2 వేల చొప్పున మూడు లక్షల 20 వేల రూపాయలకు కొనుగోలు చేశాడు. దీంతో చేపల మన్నియ్య కుటుంబం ఆనందంలో మునిగి తేలింది. ఒక్క రోజులోనే ఆ మత్స్యకారుడు లక్షాధికారి అయిపోయాడు.

**ఆ చేపకు ఎందుకంత డిమాండ్?**

సాధారణంగా గోదావరి నది జిల్లాల్లో పులస ఖరీదైన చేప. అరుదుగా లభించే ఈ చేపను తినేందుకు జనం పోటీపడతారు. అందుకు తగ్గట్టుగానే దాని ధర కూడా అలాగే ఉంటుంది. డిమాండ్‌ను బట్టి ధర భారీగా పెరిగిపోతూపోతుంది. ఎందుకంటే ఆ చేప రుచి అలాంటిది మరి. పుస్తెలమ్ముకునైనా పులస చేప తినాలని అంటుంటారు. అలాగే సముద్ర జలాల్లో అరుదుగా లభించేది ఈ కచడి చేప. మత్స్యకారులు దీన్ని గోల్డెన్ ఫిష్‌గా భావిస్తారు. అత్యంత అరుదుగా వలకు చిక్కుతుంటాయి. ఇవి ఒకచోట ఉండవు. వేర్వేరు ప్రాంతాల్లో సముద్ర జలాల్లో సంచరిస్తూ ఉండడం ఈ చేప లక్షణం. చేప మాంసం చాలా రుచిగా ఉండడంతో పాటు ఔషధ గుణాలతో కూడుకున్నదని అంటుంటారు. అందుకే ఆ చేపకు అంత డిమాండ్ మరి. కచిడి చేపలో మగ చేప బంగారు వర్ణంలో ఉంటుంది. ఈ చేపల్లో పొట్ట భాగం చాలా విలువైనదట. చేప బరువును బట్టి దాని పొట్ట భాగమే ఏకంగా 80 వేల వరకు ధర పలుకుతుందట.

మందులు, ఔషధాల్లో ఈ చేపను వినియోగిస్తుంటారు అనేది మత్స్యకారులే చెబుతున్నారు. అందుకే జీవితంలో ఒక్కసారైనా తమ వరకు ఇటువంటి చేపలు చిక్కాలని మత్స్యకారులు కోరుకుంటారట. ఎవరికైతే ఈ చేప చిక్కుతుందో వాళ్ల పంట పండినట్లే. అందుకే ఈ చేపకు అంతటి ప్రత్యేకత! పాయకరావుపేట తీరంలో ఇప్పుడు ఆ మత్స్యకారుడు మన్నయ్య హాట్‌టాపిక్‌గా మారాడు.



# ధనలక్ష్మి అలంకరణలో కన్యకా పరమేశ్వరి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా మంగళవారం అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి, కుంకుమ పూజలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ వాసవి ప్రార్ధన గీత మహిళా సమాజం వారిచే అంబికా విజయం పారాయణం లలితా సహస్రనామ పారాయణం జరిగింది. అమ్మవారి మంగళ వాయిద్యాలతో బేడాసేవ ఆలయ బేడ మండపంలో జరిగింది, శ్రీవాసవి మాత భక్తులకు శ్రీ ధనలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. మండపంలో విశాఖపట్నం పి దుర్గారావు బృందం వారిచే సుందరకాండ పారాయణం భక్తులను ఆకట్టుకుంది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు పొందిన నాగవంశీయులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నాగవంశీయులు మరింత వృద్ధిలోకి రావాలని, బీసీ కులాల్లో ఒకటైన నాగవంశీయులు ఉన్నత పదవులు అధిరోహించాలని నాగవంశీయుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు తెలిపారు. భీమిలిలో నిర్వహించిన నాగ వంశం ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారు విశాఖ జిల్లా నాగవంశం జెఏసి ఆహ్వానం మేరకు విచ్చేసిన అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసారు. వేలాదిగా భక్తులు మరిడిమాంబ అమ్మ వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు, నిర్వాహకులకు నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలనాయుడు, అప్పలకొండమ్మ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610, 7981904385

## తిరుమల నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### సింహవాహనంపై శ్రీవారి వైభవం



తిరుమల: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఉదయం స్వామివారికి సింహ వాహనసేవ నిర్వహించారు. సింహ వాహనంపై స్వామివారి వైభవాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. రాత్రి 7 గంటలకు శ్రీవారికి ముత్యపు పందిరి వాహనసేవ నిర్వహించారు.

**సింహ వాహనం - ధైర్య సిద్ధి**

దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీవారు సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమైంది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది.

## రాష్ట్ర ప్రజలకు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దసరా నవరాత్రులను పురస్కరించుకొని దేశంలో అత్యంత పుణ్యక్షేత్రాలలో ఒకటైన విజయవాడ ఇంద్రకీలాద్రి కొండపై మూడవ దినమున అన్నపూర్ణదేవి అవతారంలో కొలువైన కనకదుర్గ అమ్మ వారిని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకొని వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన.

అన్నపూర్ణ దేవి చల్లని చూపుతో రాష్ట్రంలో వర్షాలు బాగా పడి పాడి పంటలు మెండుగా పండి సకల మానవాళికి సమృద్ధియైన శాంతియుతమైన జీవితాన్ని అందించి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా తల్లి దీవెనలు అందరికి మెండుగా ఉండాలని కోరుకున్నారు అవంతి శ్రీనివాసరావు.

అనంతరం భక్తులను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ జగన్మాత ఈ మూడో రోజున అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులు అందరిని విశేషంగా అలరిస్తున్నారు. ఈ పది రోజులు సకల, ముక్కోటి దేవతలు జగన్మాత ఆశీర్వాదాలు తీసుకుంటారని అన్నారు. ఇంతటి పవిత్రమైన రోజుల్లో అమ్మవారి సన్నిధిలో గడపటం తనకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దర్శనానికి వరుస క్రమంలో పంపే విషయంలోనూ, దర్శనానంతరం తిరిగి వెళ్ళే వరుకూ భక్తులకు కావాల్సిన సకల సదుపాయాలు, ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చాలా ఘనంగా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నవరాత్రులు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఇంత చక్కగా నిర్వహించడం చాలా బాధ్యతాయుతమైన కష్టంతో కూడిన పని అనీ అలాంటి పనిని విజయవంతంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ఎండోమెంట్ మంత్రికి, దేవాలయం కమిటి చైర్మన్‌తో పాటు కార్యాచరణ సభ్యులకి అధికారులకి, ప్రజాప్రతినిధులకి, రక్షణ శాఖ వారికి, సెక్యూరిటీ వారికి ప్రతీ ఒక్కరికీ కనకదుర్గమ్మ ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షకి ఊరూవాడా ఆదరణ : ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీ ఒకటో వార్డు సోమలింగ పాలెం గ్రామ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లను మందుల నిల్వ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేసి, ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రలకు రిఫర్ చేయడం జరుగుతుందని చెప్పారు. నవంబరు 15 లోపల అన్ని మండలాల్లో గల సచివాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, సచివాలయ కన్వీనర్ కర్రి శివలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేసి, ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రలకు రిఫర్ చేయడం జరుగుతుందని చెప్పారు. నవంబరు 15 లోపల రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం ఆరోగ్య కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాశీల్దార్ ఎస్. రాణిఅమ్మాజీ, మున్సిపల్ కమీషనర్ కె.కొండలరావు, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, వార్డు కౌన్సిలర్ కర్రి లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, వైసీపీ నాయకులు పిల్లా త్రినాధ్(డాక్టర్), వైద్య సిబ్బంది, తదితరుల కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## 30, 31 తేదీల్లో మద్యం దుకాణాల మూసివేత

**విజయనగరం:** శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 30, 31 తేదీల్లో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని రకాల మద్యం దుకాణాలను మూసి వేస్తున్నట్లు జిల్లా ప్రొబేషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాధుడు ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పండుగ జరిగే ఈ రెండు రోజులూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుఖాణాలను తెరవకూడదని ఆయన స్పష్టం చేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676